ఆంధ్ర సచిత్ర వారపత్రిక

		రు.	న.పై.
సంవత్సరం చందా	...	13	00
అర్ధ సంవత్సరం చందా	...	6	50
విడి ప్రతిక	...		25

భారతి (సాహిత్య మాసపత్రిక)

సంవత్సరం చందా	...	12	00
అర్ధ సంవత్సరం చందా	...	6	00
విడి ప్రతి	...	1	00

ఆంధ్రపత్రిక

301576

Regd. No. M 1118 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 50 : సంచిక 194

గురువారం 17-10-1963 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు





అణ్వస్త్ర పరీక్షలని షేధంపై చైనా వక్రధోరణి మారాలి

పెకింగ్ పారిస్‌లపై ఒత్తిడి తేవాలని సమితిసంఘంలో విజయలక్ష్మి వాదన

ఐక్యరాజ్యసమితి (న్యూయార్క్), అక్టోబరు 16 :

అణ్వస్త్ర పాటవపరీక్షల పరిమిత నిషేధం ఒప్పందంపట్ల చైనా వక్రవైఖరిని ఐక్యరాజ్యసమితి సర్వ ప్రతినిధి సభ ప్రధాన రాజకీయ సంఘం సమావేశంలో భారత్ ఖండించి, ఫ్రాన్సు, చైనాల విపరీత వైఖరిని మిత్రరాజ్యాలు ఒత్తిడితెచ్చి మార్చి, వాటిని సుముఖం చేయకపోతే ఒడంబడిక రద్దు అయిపోయే ప్రమాదం కలదని హెచ్చరించింది.

అణ్వస్త్రాల పైడ్రోజన్ బాంబుల పాటవ పరీక్షల నిషేధానికి భారత్ చేసిన ప్రతిపాదనపై చర్చను శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ప్రారంభిస్తూ అణ్వస్త్రపరీక్షా నిషేధ పరిమిత ఒడంబడికపై సంతకాలు చెయ్యని దేశాలు సమ్మతించేటట్లు చేసేందుకై ఈ సమితి సంఘం నైతికమైన ఒత్తిడి తీసుకొని రావలెనన్నారు.

చైనా వైఖరివల్ల ప్రమాదం

సాధారణ సాయుధ దళాలను అగ్గించకుండా అణ్వస్త్రాలను, వాటిని చేరేసే వాటిని నిర్మూలించాలనే చైనా ప్రతిపాదన వల్ల పృథ్వియే అద్వితీయశక్తి సంపన్నమైన రాజ్యం కాగలదని హెచ్చరించారు.

అణ్వస్త్రాలు పొందివున్న రాజ్యాలు చర్చలు కొనసాగించి, భూగర్భ పరీక్షల నిషేధానికి శీఘ్రంగా ఒడంబడిక చేసుకోవాలన్నారు.

ఈ సమస్యపై రష్యాకు, పాశ్చాత్యరాజ్యాలకుమధ్య విబేధాలను తగ్గించేందుకు తొంగించేందుకు జరిగిన కృషిపట్ల సభ దృష్టిని ఆమె మరల్చుతూ ఇపి, ఇకముందు చెయ్యబడనున్న సూచనలూ శీఘ్ర ఒప్పందానికి దారితీయగలవని ఆశిస్తున్నామన్నారు.

అణ్వస్త్ర మహాయుద్ధంలో కోట్లాదిప్రజలను నిర్మూలించివేయాలనే చైనా వాదనను దృష్టిలో పెట్టుకొని మాస్కో ఒడంబడికను చైనా వ్యతిరేకించడంలోగల ఉద్దేశాన్ని తెలుసుకొనడం మంచిదన్నారు.

అణ్వస్త్ర పరీక్షల నిలుపుదలపై 1954 ఏప్రిల్‌లో భారత ప్రధాని శ్రీ నెహ్రూ ఒక ప్రతిపాదన చేసినప్పటిమంచి జరిగిన పరిణామాలను శ్రీమతి విజయలక్ష్మిపండిట్ సింహావలోకనచేసి మాస్కో ఒడంబడికవల్ల అంతర్జాతీయరంగంలో ఉద్రిక్తత వడలడమే కాక, ప్రపంచ వాతావరణం కలుషితం కాకుండ నివారించడమే కాక పార్శ్వత్రిక నిరాయుధీకరణకు అదిదోహద మివ్వగలదని ఆశించవచ్చునన్నారు. భారత్‌తో సహా 100 ప్రభుత్వాలకు పైగా ఒడంబడికపై సంతకాలు చెయ్యగా చైనా దానిని దుయ్యబట్టడమేగాక ప్రపంచ ప్రజలను వంచించ దానికిజరిగిన మహా కుట్రగా దానిని వర్ణించిందన్నారు. అణ్వస్త్ర మహాయుద్ధంలో కోట్లాది ప్రజలను నిర్మూలించాలని చైనా చేస్తున్న విచిత్రప్రచారం దృష్టిలో పెట్టుకొని ఆలోచిస్తే చైనా వక్రవైఖరి తెలిసిపోగలదన్నారు.

ఈ సంస్థలో సభ్యత్వంకల ప్రతిదేశమూ, ఒడంబడికపై సంతకాలు చెయ్యని చైనా, ఫ్రాన్సుల వైఖరిని మార్చేందుకు నైతిక, రాజకీయాదిత ఒత్తిడులులేవని, లేకపోతే ఒడంబడిక రద్దుఅయిపోయే ప్రమాదం కలదని హెచ్చరించారు.

భూగర్భ పరీక్షలకుకూడా మాస్కో ఒడంబడికను వర్తింపచేయాలంటూ ఆ పరీక్షలవే అరికట్టలేకపోతే అంతర్జాతీయ రంగంలో తిరిగి ఉద్రిక్తతపెరిగి, ఇతర "చోట్ల"కూడా తిరిగి పరీక్షలు జరిగే ప్రమాదం రాగలదని వక్కాణించారు.

భూగర్భ పరీక్షలవల్ల వాతావరణంలోకి రేడియో ధార్మికశక్తి ఎగజిమ్మే ప్రమాదం వున్న సంగతి మరచిపోరాదన్నారు. అంచేత భూగర్భపరీక్షల నిషేధానికూడా అగ్రరాజ్యాలు శీఘ్రంగా ఒడంబడిక చేసుకోవాలని కోరారు.

అమెరికా ఆశాభావం

అమెరికా ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ అడ్లాయ్ స్టీవెన్సన్ మాట్లాడుతూ సమస్తమైన అణ్వస్త్ర పాటవపరీక్షల నిషేధంపై ఒడంబడిక సాధ్యమేనని తాను గట్టిగా నమ్ముతున్నట్లు తెలియజేశారు.

భూగర్భపరీక్షల నిషేధావశ్యకతపై భారత్, సంయుక్త అరబ్‌రిపబ్లిక్, సూడాన్ ప్రతినిధులు చేసిన ప్రకటనలను ఆమోదార్హమన్నారు.

మాస్కో ఒడంబడికపై ప్రపంచ రాజ్యాలన్నీ సంతకాలు చెయ్యవచ్చునంటూ, ఆ ఒడంబడిన వున్నా యుద్ధప్రమాదంకూడా వున్నవిషయం మరిచిపోరాదని హెచ్చరించారు.

ఇక జరుగవలసింది భూగర్భ పరీక్షల నిషేధంపై ఒప్పందమన్నారు,

జెనీవాలో నిరాయుధీకరణపై జరిగిన చర్చలు, జెనీవాలో ఎనిమిది తటస్థరాజ్యాలు జరిపిన సమాలోచనలు మాస్కో ఒడంబడికకు దోహద మిచ్చినవన్నారు.

భూగర్భ పరీక్షల విషయంలో ప్రత్యక్షపు తనిఖీపట్ల సోవియట్ సయస్యదేశాల నిర్బంధానికి జరిగిన కృషిని శ్రీ స్టీవెన్సన్ వెల్లడించారు.

జెనీవాలో నిరాయుధీకరణ మహాసభలో అగు రక్షణలతో సమస్త అణ్వస్త్రాల పరీక్షల సంపూర్ణ నిషేధానికి కొత్తగా ప్రయత్నాలు జరుగవలెనని హితవుచెప్పారు.

విదేశీ నూనె శుద్ధి కంపెనీలు

రూపాయి కంపెనీలుగా మారే అవకాశం

న్యూఢిల్లీ, అక్టోబరు 15: బిర్మా షెల్, ఎస్సో, కాల్‌టెక్స్ కంపెనీలు, మూనెశుద్ధి కర్మాగారాలను నిర్వహించే తమ అనుబంధ కంపెనీలకు 'రూపాయి పెట్టుబడి కంపెనీలుగా మార్చటానికి సిద్ధంగా వున్నట్లు ప్రభుత్వానికి తెలిసినట్టు తెలిసింది. ఇందుకు బదులుగా కొన్ని సౌకర్యాలను కలిగించవలెనని అవి ప్రభుత్వాన్ని కోరాయని మూనెశుద్ధి కర్మాగారాలకు పారిశ్రామిక లైసెన్సులు ఇచ్చేటట్లయితే, 1951 లో చేసుకొన్న మూనెశుద్ధి ఒప్పందాన్ని రద్దు చేయటానికి కూడా బర్మా షెల్, ఎస్సోమూజువాణీగా తమ సంసిద్ధతను తెలిపాయట. ఇందుకు మరి కొన్నిషరతులు కూడా అవి పెట్టాయనీ, అయితే ఇది ఇంకా వాటిచేత లిఖితపూర్వకంగా ధృవపరచబడలేదనీ తెలిసింది.

డాలర్ స్టెర్లింగు కంపెనీలను రూపాయి కంపెనీలుగా మార్చటంలో ముఖ్యమైన చిక్కు అస్తిపాస్తులను కేటాయించటమని తెలుస్తోంది.

1951 ఒప్పందాన్ని రద్దు చేయటానికి ఆ కంపెనీలు పెట్టిన ఇతర షరతులు ముడినూనె దిగుమతికి, దాని ధరకూ సంబంధించినవని తెలిసింది.

హౌరా - పూరీ ఎక్స్‌ప్రెస్‌కు ప్రమాదం

కటక్, అక్టోబర్ 16 ఇక్కడకు సుమారు 30 మైళ్ల దూరంలోఉన్న ధన్ మండల్ వద్ద హౌరా-పూరీ ఎక్స్‌ప్రెస్ రైలుబండి ఇంజను, రెండుపెట్టెలు ఈ ఉదయం 5-45 గంటలకు పట్టాలు తప్పాయని ఇక్కడ రైల్వే అధికారులకు అందిన సమాచారం తెల్పుతోంది.

ప్రమాదంలో ఎవరైనా క్షతగాత్రులైంది లేనిదీ ఇంకా తెలియలేదు. సరాసరి రాకపోకలను మాత్రం తాత్కాలికంగా రద్దుచేశారు.

లగ్జేయు రైల్వే డివిజన్‌లో సూపరింటెండెంట్ శ్రీ నీపోర్‌దత్, కొంతమంది రైల్వే సిబ్బందిని వెంటబెట్టుకుని ప్రమాదం సంభవించిన చోటకు హుటాహుటిన బయలుదేరి వెళ్లారు.

సరిహద్దు సంఘర్షణకు మొరాకో రాజుబాధ్యత

ఆల్జీరియా పార్లమెంటు తీర్మానం: విమోచన సైన్యం పునః సమీకరణ

ఆల్జీర్స్, అక్టోబర్ 16:

ఆల్జీరియా-మొరాకో సరిహద్దున సంభవించిన సంఘటనలకు సంపూర్ణమైన బాధ్యత మొరాకో రాజుదేనని ఆల్జీరియా పార్లమెంటు రాత్రి తీర్మానించింది.

ఆల్జీరియా విమోచనసైన్యానికి చెందిన సైనికులందరినీ తిరిగి సమీకరిస్తున్నారనీ, సరిహద్దువద్దకు అదనపు బలగాలు వెడుతున్నవనీ అధ్యక్షుడు అహ్మద్ బెన్‌బెల్లా ప్రకటించారు.

హస్సీబైదా, తిన్‌జోబ్ సరిహద్దుకేంద్రాలు ఇంకా తమ అధీనంలోనే ఉన్నవనీ, వెయ్యిమంది మొరాకో సైనికులదాడిని వీరోచితంగా ఎదుర్కొంటూ 400 మంది అల్జీరియన్ సైనికులు ఆ కేంద్రాలను కాపాడుతున్నారనీ ఆయన అన్నారు.

ప్రస్తుత సంక్షోభానికి బాధ్యత మొరాకో రాజుదేనని అల్జీరియా నూటిగా, బాహాటంగా ప్రకటించటం ఇదే మొదటిసారి. ఆరాజు హస్సన్ దక్షిణ మొరాకోలోని మర్రకేష్‌లో అల్జీరియా ప్రత్యేక దూతను కలుసుకొనవలసి వున్న తరుణంలోనే ఈ ప్రకటన వచ్చింది. అల్జీరియా రేడియో, పత్రికలూ, అధికార ప్రకటనలో అన్నీ ఈ అంశానికే ప్రాధాన్యమివ్వనిగాయి.

రాజుహస్సన్ స్వదేశంలో ప్రజల అశాంతికి అట్టుకోలేక, వారి దృష్టిని ఇతరత్రా లగ్నం చేయటానికి సరిహద్దు సమస్యలను సృష్టిస్తున్నారని అల్జీరియా రక్షణశాఖ ప్రచురించింది. శ్రీ బెల్లారాజు హస్సన్‌ని 'నిరంకుశుడు' పేర్కొన్నారు.

మొరాకో సైనిక వర్గాలవారు హస్సీబైదా తిన్‌జోబ్ కేంద్రాల అవతల పోరాటం సాగుతున్నదనీ, ఆ కేంద్రాలను తిరిగి స్వాధీనం చేసుకొనటానికి అల్జీరియన్లు నడుమతం అవుతున్నారనీ ప్రకటించారు. భారీ ఆయుధాలూ, మోటారుకార్లూగల కాబ్రాల బృందం ఒకటి సరిహద్దు దగ్గరకు పోతున్నట్లు కూడా వారు చెప్పారు.

కాబిలీ తిరుగుబాటు మొరాకో దాడి ఏకకాలంలో జరగటాన్నిబట్టి దేశంలో ద్రోహులూ, వెలుపల అభివృద్ధి నిరోధకులూ కుమ్మక్కు అయినట్లు రూఢి అయిందని కూడా శ్రీ బెల్లా ఒకచోట ఉపన్యసిస్తూ అన్నారు.

మొరాకో రాజుతో చర్చలు

మొరాకోరాజు హస్సన్‌తో సంప్రదింపులు జరిపిన అల్జీరియా ప్రతినిధివర్గం అల్జీర్స్ చేరింది. వీరు ఆ సంప్రతింపుల వైఫల్యాన్ని అధ్యక్షుడు బెల్లాకు తెలియజేసి: ఆయన చెప్పేది విని తిరిగి మర్రకేష్ వెడుతుంది.

అల్జీరియా మొరాకోల తగాదాలపట్ల ఆరబ్ రిపబ్లిక్ ఆందోళనపడుతున్నది. ఈ సమస్యను శాంతియుతంగా పరిష్కారం చేసుకోవాలని ఉభయరాజ్యాలకు విజ్ఞప్తి చేసింది.

ట్యూనీషియా అధ్యక్షుడు శ్రీ బూర్గుబా నాబాగూడా అల్జీరియా, మొరాకోలకు విజ్ఞప్తులుచేస్తూ, వెంటనే పోరాటం ఆపి, యుద్ధవిరమణకు పూనుకోవలసిందిగా శ్రీ బెల్లాను, మొరాకోరాజు శ్రీ హస్సన్‌ను అర్థించారు,

అల్జీరియాలో వేలకొలది ప్రదర్శకులు లిబికా సాంస్కృతిక కేంద్రం పై దాడిచేసి, ఆ భవనం తాలూకు కిటికీలను విరకొట్టారు. అంతకుముందు దేశాధ్యక్షుడు శ్రీ బెల్లా తన ప్రసంగంలో విదేశీ సార్వభౌమ విమానాలలో మొరాకో సైన్యాలను సరిహద్దులకు చేరుస్తున్నట్లు ఒక ఆరోపణచేశారు.

ప్రాథమికవిద్యారంగంలో నిర్బంధపద్ధతులకు స్వస్తి

కేంద్రవిద్యాశాఖ ఆలోచన

న్యూఢిల్లీ, అక్టోబర్ 16: ప్రాథమికవిద్యావ్యాప్తి విషయంలో ఇప్పటి "నిర్బంధ" పద్ధతిని వదలి, దాని స్థానే "స్వచ్ఛంద" పద్ధతిని ప్రవేశపెట్టాలని కేంద్రం యోచిస్తున్నట్లు తెలుస్తున్నది.

కేంద్ర విద్యాశాఖ జరిపించిన పరిశీలన ప్రకారం లేదిన అంశాలలో ఇది ఒకటి. ప్రాథమిక విద్యారంగంలో "నిర్బంధ" మీద కన్నా "స్వచ్ఛంద వైఖరి"కి ప్రాముఖ్యం ఇవ్వడం మంచిదని తేలింది.

ఇప్పుడు ఈ "స్వచ్ఛంద" పద్ధతిని అన్ని రాష్ట్రాలలోను—నిర్బంధ ప్రాథమిక విద్యాపద్ధతిని అమలు జరిపిన రాష్ట్రాలలోగూడా ప్రవేశపెట్టాలని విద్యాశాఖ నిపుణులు పట్టుబడుతున్నారు.

పిల్లలను బడులకు పంపించిన తల్లిదండ్రులు లేదా శిక్షించే పద్ధతులను విరమించుకోవలసిందనిగూడా ఈ పరిశీలన జరిపిన నిపుణుల భావిస్తున్నారు.

పోతే ప్రాథమిక విద్యను నిర్బంధంగా అమలు జరపాలంటే అందులో కొన్నికష్టాలు గూడా వున్నాయని, ఇందులో ఈ నిర్బంధ విధానాలు కావలసిన ధనాన్ని సేకరించడం ప్రధానమైందని ఈ పరిశీలకులు తేల్చారు. అంతేగాక ఈ నిర్బంధ విద్యావ్యాప్తికి అవసరమైన అధ్యాపకులను సమకూర్చుకొనడంగూడా పెద్ద సమస్యగా తయారౌతుందని వీరు తేల్చారు.

ఇందులోవున్న ఇంకో జటిల సమస్యను గూడా ఈ పరిశీలకులు సమీక్ష చేశారు. రాష్ట్రాలలో జనాభాను గురించిన అంచనాలు సరిగ్గా లేవు. జనాభా అనుకున్న దానికంటే అధికంగా పెరిగిపోయింది. అందువల్ల మూడవ ప్రణాళికలో ఈ నిర్బంధ విద్యావ్యాప్తికి కేటాయించిన మొత్తాలతో అనుకున్న కార్యక్రమాన్ని సాధించడం కష్టం అయిపోతున్నది. ఇప్పుడు అనుకున్న లక్ష్యాలను సాధించాలన్నా ఈ కేటాయించిన డబ్బు చాలదు.

భారత్‌పై కెయిరోలో పాక్ అసత్యప్రచారం

దప్లాపీ ప్రసంగం

కెయిరో, అక్టోబరు15: అరబ్‌రిపబ్లిక్‌లో పాక్ రాయబారిగావున్న శ్రీ సమీఉల్లాదప్లాపీ నేడు పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ భారతదేశం అంతరంగిక, అంతర్జాతీయ విధానాలను తీవ్రంగా విమర్శించారు. దాదాపు 2½ గంటలపాటు ఆయన ఈ విమర్శ కొనసాగింది.

"భారతదేశం అంతరంగిక, అంతర్జాతీయ విధానాలు ఎట్లావున్నాయంటే, బహురంగులుగల చిలుక కాకిగా మారుతున్నట్లువున్నాయి" అని ఆయన అన్నారు.

భారతదేశం ముస్లింలను తెగ బాధిస్తున్నదని, దాదాపు 31 వేలమంది ముస్లింల అబాధలు పడలేక పాకిస్తాన్‌కు పారిపోయి వచ్చేశారని, దీనివల్ల భారతదేశం తాను అనుసరిస్తున్నట్లు చెప్పుకుంటున్న పనుధైకల జ్యాంగ విధానం, రాజ్యాంగధర్మం—వీటి బండారం బయటపడిందని అన్నారు.

పాశ్చాత్యరాజ్యాలతో యుద్ధసహాయాన్ని, గగనకవచపు ఏర్పాటును అంగీకరించడంలో భారతదేశం తటస్థవిధానం పూర్తిగా వమ్మయిపోయిందని శ్రీ దప్లాపీ విమర్శించారు.

గవర్నర్ పిళ్లేతో కైరాన్ తగాదా

ఉద్యోగుల నియామకంలో ముఖ్యమంత్రి వైఖరిపై ఫిర్యాదు

న్యూఢిల్లీ, అక్టోబర్ 16: పంజాబుగవర్నర్ శ్రీ పట్టం తానుపిళ్లేకు, ముఖ్యమంత్రి శ్రీ కైరాన్‌కు కొన్ని కొన్ని ముఖ్యమైన సమస్యలపై తగాదాలు వచ్చాయని, అందువల్ల తన్ను పంజాబ్ నుండితప్పించి ఇంకోరాష్ట్రం గవర్నర్‌గా నియమిస్తే బాగుంటుందని శ్రీ పిళ్లే రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్‌కు విన్నవించారని తెలియవస్తున్నది.

సర్దార్ కైరాన్ రాష్ట్రగవర్నరు శ్రీ పిళ్లేనుపట్టి "రబ్బరుస్టాంపు"క్రింద జమకట్టి వ్యవహరిస్తూరాగా, ఆయన ఈ విషయమై కేంద్రానికి ఫిర్యాదు చేసినట్లుగూడా తెలియవస్తున్నది.

అంతేగాక కొన్ని కొన్ని పెద్దఉద్యోగాలకు మనుష్యులను నెయ్యడంలోగూడా గవర్నర్‌తో సరిగ్గా సంప్రదించకుండా శ్రీ కైరాన్ వ్యవహరించినట్లుగూడా ఆరోపణలు వున్నాయి.

అయితే కేంద్రమాత్రం రాష్ట్రగవర్నర్ల సమావేశం జరిగేదాకా ఈ విషయంలో ఏమీ తెయ్యదలచుకోలేదని, అందాకా [illegible] ఓపికపట్టవలసిందిగా కోరింది, ఆ క్షమావేశం తర్వాత గవర్నర్ల నియామకాలలో కొన్నిమార్పులు జరగవచ్చునని తెలుస్తున్నది.

మెట్రిక్యులేషను - ఎస్.ఎస్.ఎల్.సి. లు

సెప్టెంబరు, అక్టోబరులలో పరీక్షకు వెళ్లవారికి పరీక్షలు అయిన తరువాత కాలము వృధాపుచ్చకండి. ఫలితములకు నిరీక్షించకుండా తక్షణమే బందరు సివిల్ ఇంజనీరింగ్ కాలేజీలో చేరి బి.ఇ.తో సమానమగు ఎ.ఎమ్.ఐ.ఇ. కోర్సులు చదవండి సంక్షిప్త ప్రాస్పెక్టస్ ఉచితము. ప్రిన్సిపాల్‌కు వ్రాయండి.

తేది 18-10-63 ప్రారంభము!

ప్లాజా మరియు బ్రాడ్వే

మదరాసు

రోజూ మూడు ఆటలు

శ్రీకృష్ణార్జున యుద్ధం

(తమిళం)

డైరెక్టరు: శ్రీ K. V. రెడ్డి, B.A.(HONS)

నటీనటవర్గం:

* ఎ. నాగేశ్వరరావు * బి. సరోజాదేవి * ఎన్. బి. రామారావు
* శ్రీరంజని * ఎన్. పద్మలక్ష్మి * గుమ్మడి * నాగభూషణం
* కాంతారావు * మిక్కిలినేని * చదలవాడ * ధాయ
* అల్లు రామలింగయ్య * నురరి * సరస్వతి మొదలగు

మద్రాసు: శ్రీ లక్ష్మి ఫిలిమ్స్ రిలీజు. ఫోను: (P.P.) 246

మద్రాసు వార్తలు

ఆంధ్ర మహాసభలో అష్టావధానం

దసరాఉత్సవాలు ప్రారంభం

మద్రాసు, అక్టోబరు 16: "అక్షరాభ్యాసముతోపాటు అమరభాషనుకూడా నేర్పినప్పుడే భారతీయ సంస్కృతి నిలచిపుటుంది. ఈ నాడు దేశంలో భాషవిషయమై వివాదం నడుస్తున్నది. మూడవతరగతినుండి ఇంగ్లీషు నేర్పాలంటున్నారు, అల్లాగే సంస్కృతమును నేర్పడము అవసరం" అని శ్రీ జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తి నిన్నసాయంత్రం చెన్నపురి ఆంధ్రమహాసభలో దసరా ఉత్సవముల ప్రారంభోద్ఘాటనములో చెప్పారు.

ఏటావలెనే చెన్నపురి ఆంధ్రమహాసభలో శోభకృన్నామ సంవత్సర దసరా వుత్సవములు నిన్న ప్రొద్దుటూరు వాస్తవ్యులు శతావధాని శ్రీ సి. వి. సుబ్బన్నగారిచే అష్టావధానముతో ప్రారంభమయ్యాయి.

శ్రీమతి కమలాదేవిచే ప్రార్థనానంతరము శ్రీ కె. శ్రీ రామమూర్తి ఆహ్వానితులకు స్వాగతము చెప్పి దసరా వుత్సవాలను అష్టావధానముతో ప్రారంభించడము గర్వించదగిన విషయం అన్నారు. ప్రతిసంవత్సరము చెన్నపురి ఆంధ్రమహాసభవారు నాటికల పోటీలను నిర్వహిస్తున్నారని అంతేగాక వారు అనేక రకాలుగా విజ్ఞానమును వెదజల్లుటకు కృషిచేస్తున్నారని చెప్పారు. అవధానప్రక్రియ ఏ భాషకులేదని అదే తెలుగుభాష విశిష్టత అన్నారు.

అవధానము చేయుటకు అంగీకరించినందుకు శ్రీ సుబ్బన్నగారికి, అధ్యక్షవహించుట కంగీకరించినందుకు శ్రీ సత్యనారాయణమూర్తిగారికి కృతజ్ఞత తెలిపారు.

దసరా వుత్సవాలు అష్టావధాన కార్యక్రమంతో ప్రారంభమౌతున్నందుకు సంతోషించి శ్రీ సత్యనారాయణమూర్తి ఇలా అన్నారు: "నిమిత్తమాత్రం భవవవ్యసాచి" అన్నారు. ఏ కార్యము మనము నిర్వహించినా అది భగవంతుని కృపయే. దసరా కార్యక్రమం విస్తృత కార్యక్రమంతో ప్రారంభమవుతున్నందుకు సంతోషము. అష్టావధాన కార్యక్రమము జరుగుతున్నందుకు ప్రత్యేకముగా ఆనందముగా వుంది. భారతదేశములో ఏ భాషలో అవధానములు లేవు. ఇది ఆంధ్ర సంస్కృతికి స్వతస్సిద్ధమైన ప్రక్రియ. అది ఆంధ్ర మహాసభలో జరగడములో ప్రత్యేకతవుంది. దక్షిణాదిన ఎన్నో భాషలు వున్నాయి. తెలుగులో పాండిత్యము సంపాదిస్తేగాని పాండిత్యము సరిపూర్ణమైనట్లు పరిగణించబడేదారుగాదు. రాజకీయంగా ఆంధ్రులు మద్రాసును వదిలి వెళ్లినా వైజ్ఞానిక కార్యక్రమాలను కొనసాగించవలసిందిగా సభవారిని కోరుతున్నాను. అవధానము చేయడములో ఆంధ్రులు ఆరితేరారు. వ్యక్తియొక్క మేధాశక్తి ఎంత అభివృద్ధి పొందగలదో దృష్టాంతము ఈ అవధానములో కనిపిస్తుంది. ఇటీవల అవధానములకు ప్రోత్సాహము లభించడములేదు. శ్రీసుబ్బన్నగారు చాలా కృషిచేసి అవధానములో నెగ్గినవారు. అవధాన కవిత్వము సులభముగాదు. ఈ విషయంలో భిన్నాభిప్రాయాలు వున్నాయి. సంప్రదాయాన్ని ఆరాధిస్తూ ముందంజ వేయారి. యువకుడైన శ్రీ సుబ్బన్నగారు అవధాన కవిత్వ పునరుద్ధరణకు పూనుకొనగలరని ఆశిస్తున్నాను.

తరువాత శ్రీ కోట సత్యరంగయ్యశాస్త్రి అవధాన విధానమును సభికులకు వివరము చేశారు. శ్రీ సి. వి. సుబ్బన్నగారు అవధానము చేసి సభికుల ప్రశంసలు పొందారు.

శ్రీ కోట సత్యరంగయ్యశాస్త్రి (పురాణం) శ్రీ భీమసేనరావు(ఘంటాగణనము) శ్రీమాధవ కృష్ణ (ఆశుకవిత్వము) శ్రీ యల్. జనార్దన శర్మ (సిద్ధాంతి) శ్రీ ఉ. వెం. రంగాచార్యులు (వర్ణన) శ్రీ పువుగు శంకరశాస్త్రి (దత్తపది) శ్రీపతి శాస్త్రి (సమస్య) శ్రీ శ్రీరామమూర్తి (అధిక ప్రసంగం)లకు పృచ్ఛకులుగా వ్యవహరించారు.

అవధానానంతమున అధ్యక్షులవారు సభతరఫున అవధానులుగారికి శాలువకప్పి ఫల పుష్పములు ఇచ్చి సత్కరించారు.

తుది ఉపన్యాసములో అధ్యక్షులు జయప్రదముగా అవధానము చేసినందుకు శ్రీ సుబ్బన్నగారిని అభినందించి కవులను పండితులను గౌరవించవలసినబాధ్యత ఈనాడు ప్రజలు ప్రజాసంస్థలపై పడిందని, అవధాన ప్రక్రియను ప్రోత్సహించుటకు దానిని పాఠ్యక్రమంలో చేస్తే బాగుంటుందని సూచించారు.

సభ ఉపాధ్యక్షులలో నొకరైన డాక్టరు యం. ఎస్. గిరి వందనసమర్పణ చేశారు.

నైతిక పునరుద్ధరణ బృందానికి విందు

మద్రాసు. అక్టోబర్ 16: మహాత్మాగాంధీ మనుమడు శ్రీ రాజమోహన్ గాంధీ నాయకత్వం వహించిన నైతిక పునరుద్ధరణ బృందానికి ఆంధ్ర వాణిజ్యమండలివారు గతరాత్రి విందుచేసి సన్మానించారు. వాణిజ్యమండలి అధ్యక్షుడు శ్రీ జయంతిలాల్ వి. సంగ్రాజ్‌కి శ్రీ రాజ్‌మోహన్ గాంధీకి పూలమాలవేసి అయనకు ఆయన బృందానికి స్వాగతంపలికారు.

శ్రీ రాజ్‌మోహన్ గాంధీ తమకు జరిపిన సన్మాన కృతజ్ఞతను వెల్లడించి, తమబృందం సభ్యులను పరిచయం చేశారు. రేపు ఉదయం విజయవాడకు బయలుదేరి చెన్నతున్నామని, అక్కడ ఒకరోజు వుండి, అక్కడినుండి హైదరాబాద్ వెళ్లి అక్కడ రెండురోజులు, ఆ తరువాత రాజమండ్రిలో ఒకరోజు విశాఖపట్నంలో రెండురోజులు వుంటామని శ్రీ గాంధీ తెల్పారు.

శ్రీ పాల్ కాప్‌పెర్ ఒక గతాన్ని గానంచేశారు.

అతకలకమైన, పటిష్ఠమైన సమైక్య భారత్ నిర్మాణార్థం శ్రీ గాంధీ బృందమువారు దేశయాత్రా ఉద్యమాన్ని ప్రారంభించారు.

శ్రీ జె. వి. సోమయాజులు వందనసమర్పణ చేస్తూ, ఈ బృందంవారి సామాన్లు తీసుకపోవడానికైనను వాణిజ్యమండలి సభ్యుడు ఒక ట్రక్కును పంపుతున్నానని చెప్పారు.

బస్సుమార్గాలకు కొత్తనంబర్లు

హైదరాబాద్, అక్టోబరు 16: ఆంధ్రప్రదేశ్‌రోడ్డు రవాణా కార్పొరేషన్ 7,8 మార్గాలబస్సు మిగిలిన బస్సుమార్గాలకు కొత్తనంబర్లు ఇచ్చారు. 1 నుండి 22 వరకు కొత్తనంబర్లలో నిర్దుష్టమైనబస్సులు తిరుగుతున్నాయి. అయితే కొన్ని బస్సులపై పాత నంబర్లు 48,48 బి అని వుంది, ప్రయాణికులకు ఇబ్బందులకు ఈ మార్పు చేసినట్లు ఎల్. టి. సి. ప్రతినిధిద్వారా తెలుస్తున్నది.

5 టన్నుల ఏరోమెక్స్ హెచ్‌ఏఎఫ్ కార్బన్ బ్లాక్-అమెరికన్ లభించును.
వివరాలకు:
కె. మోహన్ & కంపెనీ,
పోస్టు బాక్సు నెం. 1272,
మద్రాసు—1.

వర్గప్రకటనలు

టెండరు నోటీసు

కడప మునిసిపాలిటీ

1963-64 సం॥ మునకు కడప మునిసిపాలిటీకి స్టేషనరీ సామానులు సప్లయిచేయుటకు సీలువేసిన టెండర్లు 1963 అక్టోబర్ 24-వ తేది సా॥ గం॥4-30 ని॥ వరకు, మునిసిపల్ ఆఫీసులో కమిషనరుగారిచే తీసికొనబడును. స్టేషనికి టెండరుడిపాజిట్టు రు.50. టెండరుసహా స్టేషనరీ సాంపిల్సు పంపవలెను.

టెండరు ఫారము మరియు ఇతర కండిషనులు రు.1/-మునిసిపల్ ట్రెజరీలో చెల్లించి పొందవచ్చును. కే. నాగేశ్వరరావు
మునిసిపల్ ఆఫీసు, కడప, 10-10-63. } బి.ఎస్.సి. & బి.ఇ., మునిసిపల్ కమిషనర్ ఇన్-చార్జ్,

టెండరు నోటీసు

ఆదోని మునిసిపాలిటీ

చింతంబావి రోడ్డుమీద మందిగేరి వంకకు అడ్డముగ కాస్వే నిర్మరచవునికై దిగువ నంతకప్పదారునిచేత సీలువేయబడిన టెండర్లు తేది 30-10-63 సా॥ 4 గంటలవరకు అందుకొనబడును. ఎస్టిమేటు సొమ్ము రు. 12,800/-

టెండర్లు పంపదలచువారు ఎర్నెస్టు సొమ్ముక్రింద రు. 640 చెల్లించవలెను.

షరతులు మరియు షెడ్యూలులకై సెట్టు ఒకటికి రు. 1/-చెల్లించి 15-10-63 మొదలు 29-10-63వరకు పొందవచ్చును.

వం. ఎస్. రామమూర్తి,
కమిషనర్.

నాటక నాటికపోటీలు

కాకినాడ యంగ్మెన్స్ హేపీ క్లబ్బు (రిజిస్టర్డు) వారి స్వర్ణోత్సవ సందర్భమున నాటకనాటికపోటీలు జరుపబడును. నవంబరు 15 వరకు దరఖాస్తులు తీసుకొనబడును. వివరములకు: కార్యదర్శి, యంగ్మేన్స్ హేపీ క్లబ్బు, కాకినాడకు వ్రాసి, తెలుసుకొనవచ్చును.

పుస్తకములు

తెలుగు ఆంగ్ల భాషాభేదిని: ఇంగ్లీషు మాట్లాడను, చదువను, వ్రాయను నేర్చుకొనవచ్చు. వెం పబ్లిషర్సులోనూ రు. 6.55 జగన్నాథ & కో., పి.బి. 1859, మద్రాస్-1

తలుపు వేలం నోటీసు

ఎం. వి. "సకోబార్" మీద 4-10-63 లేదిన కొత్తగావచ్చిన ప్రజలు కోరే కోతకంప 31-10-63 తేది ఉదయము 11 గంటలకు యీ క్రింది సంతకముదారు ఆఫీసులో బహిరంగవేలములో విక్రయింపబడును.

	టన్నులు
గురుజన్ తుంటలు	215
,, కుబురలు	25
బాదమ్ తుంటలు	105
,, (సీడ్స్)	10
పాడకో తుంటలు	39
పాడకో కుబురలు	22
స్టాండర్డు గట్టి కొయ్య తుంటలు (ఎస్క్యూటిలెడ్)	10
స్టాండర్డు సుపీరియర్ గట్టి కొయ్య కుబురలు	1
మొత్తం	427

వేలములో పాల్గొనగోరు వారందరు, వేలము ప్రారంభించుటకు ముందుగా సెక్యూరిటీ డిపాజిట్టు క్రింద రు. 500/-చెల్లించవలెను. పాట ముగియగానే పాట నిలువలో 25% వెంటనే చెల్లించవలెను. ఇతర వివరములకు యీ క్రింది సంతకముదారునితో సంప్రదించవలెను.

పి. ఎం. లిమ్మయ్య,
అసిస్టెంట్ కన్‌సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్,
అండమాన్ గవర్నమెంటు టింబరు డిపో,
ఫోన్: 23795 మద్రాసు-9.

ప్రకటన

రాజమండ్రి రైల్వేస్టేషన్ వారిచే నడుపబడు అమలాపురం అవుట్-ఏజెన్సీ తేది. 15-10-63 మొదలు రద్దాకై మూసివేయబడును. ఆతర్వాత దెబ్బిరీ కాని నిబంధనకు లోబడి [illegible] రాజమండ్రి డివిజనల్ సూపరింటెండెంటు.
డివిజనల్ -10-63

మార్కెట్‌ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, అక్టోబర్ 16: శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు.

వరంగల్ సూపర్ ఫైన్

1. సన్నబియ్యం	64/76
2. దొడ్డుబియ్యం	52/54
3. అక్కుళ్ళబియ్యం	56/62
4. నంబరు 19 బియ్యం	52/60
5. గొట్టిబియ్యం	52.25
6. నెం. 24 బియ్యం	
7. ఎస్. కె. కే. బియ్యం	
8. కుసుమ బియ్యం	
9. కె. 12 బియ్యం	
10. ఢిల్లీబోగాలు బియ్యం	
11. తెల్ల జొన్నలు	42/48
12. చాప్తి జొన్నలు	30/37
13. పచ్చ జొన్నలు	30/32
14. పసుపు	140/160
15. కందులు	65/70
16. ఎర్రకందులు	55/66
17. పెసలు	47.50/52.50
18. మినుములు	58/63
20. శనగలు	50/51.50
21. ఉలవలు	27/30
22. బెల్లము	92/114
23. మిర్చి	190/260
24. చింతపండు	35/80
25. ఉల్లిగడ్డ	23/29
26. గోధుమలు	50/65
27. ఎర్రగోధుమలు	48.00
28. కుక్క గోధుమలు	55/00
29. కుసుమలు	45/49
30. నువ్వులు	85/105
31. ఇలాతి వలుకు చిన్నవి	55/75
32. ఇలాతి పప్పు పెద్దది	85/115
33. ఆముదాలు	57/59
34. పత్తి గింజలు	33/36
35. నూనె	17.50
36. పెద్ద కందిపప్పు	92/93
37. చిన్న కందిపప్పు	80/88
38. పెసరపప్పు	80/82
39. శనగ పప్పు	66/68
40. సీన శనగ పప్పు	55/61
41. మినపప్పు	76/77
42. అంక పప్పు	52.50/54
43. ధనియాలు	65/75
44.	38/65

వెండిమార్కెట్

హైదరాబాద్, అక్టోబర్ 16: సమ్రాట్ రాఘవులుగారి చంద్రయ్య వెండి బంగారం వర్తకులు, సిద్ధియాంబర్‌బజార్, హైదరాబాదు, పోస్ నంబరు 4890.

1. వెండి 1కిలోగ్రాము రు. 233-00
2. వెండి 10 గ్రాములు రు. 2-37

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, అక్టోబర్ 16:

వెండి కిలోగ్రాం	రు. 238.00
వెండి (చిల్లరధర) (10 గ్రామ్‌లురు.	2.40

వేరుశెనగ నూనె

మద్రాసు గిడ్డంగివద చిల్లరగా (100 కిలోగ్రాములు) రెడి రు	177.00

వేరుశెనగ పిండి

72 కిలోగ్రాముల బస్తా) రు.	29.75

ఆముదం

(100 కిలో గ్రాం)

తిరువత్తూరు:	రు. 142

వేరుశెనగ కాయలు

మేలురకం పంట 80 కిలోగ్రాం)

బోల్డు	76-00
సుపీయర్	78-00
శీతకాలపు పంట	72-00

కొబ్బరినూనె

(16.5 కిలోగ్రాం)

క్విలన్ యం. యస్.	రు. 51-50
ఆలాప్	రు. 50.75
రాజా	రు. 50.75

న్యూయార్క్ పత్తిమార్కెట్

న్యూయార్కు, అక్టోబరు 15: డిశంబర్ వాయిదా ధరలు నేడు ఇలా వున్నవి:

ప్రారంభం ధర	33.28
ముగింపు ధర	33.30



మద్రాసులోని సెయింట్ థామస్ మౌంట్‌లోవున్న ఆఫీసర్ల ట్రెయినింగ్ స్కూలులో శిక్షణ పూర్తిచేసినవారి పిడ్కోలువందనాన్ని శనివారం ఉదయం బ్రిగేడియర్ రాప్‌సింగ్ స్వీకరించారు.

'హిందీ భూషణ్' పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, అక్టోబరు 15: హిందీ ప్రచారసభ హైదరాబాద్‌వారు, 1963 ఆగస్టులో నిర్వహించిన హిందీ భూషణ్ పరీక్షలో ఉత్తీర్ణులైనవారి నంబర్లు:

శ్రీ దామోదర్ పవని నాలెడ్ (810) శ్రీ కృష్ణన్ చంద్, కట్టార్ (374) శ్రీ రాజకుమార్ ద్వివేది (273) ప్రతిభావంతంగా ప్యాసయినారు.

మొదటి తరగతి: 273 374 810.

రెండవ తరగతి: 26 36 41 44 57 75 104 06 08 12 13 18 21 63 64 74 75 76 77 83 84 90 215 27 28 68 (284) 92 97 302 17 56 68 88 408 (417) 26 42 43 45 46 503 09 11 26 27 39 44 51 52 64 83 84 86 88 90 95 612 41 52 54 56 57 59 61 62 79 80 86 714 15 21 (24) 37 47 48 49 55 56 59 (75) 95 (98) 99 800 02 04 06 09 12 14 15 16 17 68.

మూడవ తరగతి: 1 3 6 34 37 (39) 40 48 61 62 65 76 79 80 89 90 91 100 01 10 17 23 (24) (25) (26) (27) (28) (29) (32) (33) 35 44 45 53 54 55 57 59 62 68 73 78 79 80 81 82 85 87 91 93 94 200 02 03 04 05 08 10 11 14 17 18 20 26 29 30 33 36 37 39 40 41 45 46 47 48 50 53 54 56 57 59 61 66 67 70 71 75 76 (79) (80) 81 82 83 93 94 98 303 04 08 (09) 10 15 22 24 (25) 26 30 (31) 32 35 36 40 47 48 49 52 54 58 59 60 62 69 73 75 (76) 79 (83) (86) 87 90 91 92 94 96 97 98 (400) 06 (07) 13 (15) 22 24 25 27 29 30 32 33 38 44 47 48 71 73 (75) 76 82 (86) 88 89 94 95 97 500 01 02 04 05 06 07 18 19 20 21 22 23 24 25 28 (38) 40 45 47 50 59 61 65 66 67 72 73 78 80 89 97 98 600 02 03 04 05 06 07 11 13 (14) 20 22 23 25 26 28 34 37 38 40 46 48 49 50 51 53 55 64 66 69 70 71 75 76 78 81 82 84 92 95 96 97 99 703 (07) 10 11 13 18 (26) (28) 32 35 38 (40) 42 43 52 53 54 57 58 60 (76) (77) (78) 81 85 89 94 97 805 08 19 62 65 66 67.

బాకెట్లలో ఇచ్చిన నంబర్లవారు వ్రాతిక పరీక్షకు మాత్రం హాజరుగావాలి.

వ్రాతిక పరీక్షలో ప్యాసయినవారు:

820 21 22 26 27 28 29 30 31 32 33 34 35 36 38 39 40 41 42 43 44 45 46 47 48 51 52 53 54 55 56 57 58 59 61 64 69.

మదనూరు కేంద్రం ఫలితము నిలిపివేయబడింది.

త్రిపాఠీకి 5 శాఖలు

యు. పి. మంత్రివర్గంలో శాఖల విభజన

లక్నో, అక్టోబరు 15: యు. పి. మంత్రివర్గంలో ప్రత్యర్థివర్గంతాలూకు మంత్రులు, వారు పూర్వం ఏ శాఖలో పనచేశారో ఆ శాఖలనే ముఖ్యమంత్రి శ్రీమతి సుచేతా కృపలానికి అప్పగించారు.

అయితే ఈ ప్రత్యర్థులలో శ్రీ కమలాపతి త్రిపాఠీకి పూర్వం ఒక్క ఆర్థికశాఖ మాత్రమే వుండేది. ఇప్పుడు ఆ శాఖతోనవో మొత్తం 5 శాఖలు-ఆర్థికశాఖ, అమ్మకం పన్ను, రిజిస్ట్రేషను, స్టాంపులు, కోర్టు రుసుములు; ధర్మాదాయాలు, బద్రీదేవాలయం శాఖలు-అప్పగించబడినాయి.

ముఖ్యమంత్రి జనరల్ అడ్మినిస్ట్రేషన్, నిధ్య, సాంస్కృతిక వ్యవహారాలు, శాస్త్రవిరోధసశాఖలను తీసుకున్నారు.

శ్రీ వటణీ సింగ్, శ్రీ ఆలిఅహీద్‌లకు పూర్వంలాగానే వ్యవసాయం, న్యాయశాఖలను అప్పగించారు.

శ్రీ జగత్ ప్రసాద్ రావల్ ప్రత్యర్థి వర్గానికి చెందిన కొత్తమంత్రి. ఆతనికి పబ్లిక్ పనుల శాఖ ఇచ్చారు.

ఇతరులలో శ్రీ పాలగోవింద సింగ్‌కు - హోం, శ్రీ ముజఫర్ హుసేన్‌కు - సహకార శాఖ, శ్రీరామ్ మూర్తికి - ప్లానింగ్, శ్రీ జగన్‌మోహన్ సింగ్ వెనికి - పౌర సరఫరాలు, డా॥ సీతారాంకు - స్థానిక స్వపరిపాలన, శ్రీ అన్నాకు - రవాణా, శ్రీ బనారసీదాస్‌కు - వైద్యం, శ్రీకైలాష్ ప్రకాశ్‌కు - విద్య- శాఖలను ఇచ్చారు.

శ్రీ హుకుం సింగ్‌కు రిసీన్యూ, సంఘ సంక్షేమం, హరిజన సంక్షేమం శాఖలను అప్పగించారు.

పదవులను పరిమితం చేయాలనే సూచన

హైదరాబాద్, అక్టోబరు 16: ఏ కాంగ్రెస్‌వారి కూడా ఏకకాలంలో ఒక పదవి కంటె మించిన బట్టరాదని శాసనసభ్యుడు శ్రీ పోతులగున్నయ్య చేసిన సూచనకు కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ దామోదరం సంజీవయ్య తమ హర్షాభిలాష తెలిపారు.

ఈ సూచనలోగుండని, అ ఖిలభారత కాంగ్రెస్ ఈ విషయం పరిశీలిస్తుందని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ గున్నయ్యకు వ్రాసిన ఒక లేఖలో పోమీ ఇచ్చారు.

ఇల్లాంటి అభ్యర్థనవే శ్రీ గున్నయ్య నిన్న మాతన కాంగ్రెసు అధ్యక్షులుగా నున్న శ్రీ కామరాజుకు అందజేశారు.

క్రీడారంగం

అమెరికాకు భారత్ గట్టి పోటీ: కృష్ణన్ ఆశాభావం

బొంబాయి, అక్టోబర్ 15: నవంబర్ 2, 3, 4 తేదీలలో యిక్కడ అమెరికాతో డేవిస్‌కప్ టెన్నిస్ అంతరమండలం పైనలులో పోటీచెయ్యగల భారత జట్టుకు శ్రీ ఆర్. కృష్ణన్‌ను నాయకునిగా నిర్ణయించారు.

అఖిలభారత లాన్ టెన్నిస్‌సంఘంఅధ్యక్షుడు శ్రీ ఎమ్. ఏ. చిదంబరం నేడిక్కడకు వచ్చి పై నిర్ణయం తీసుకొన్నారు.

ఆనంతరం, సాయంకాలం, శ్రీ కృష్ణన్ విలేకరులతో ముచ్చటిస్తూ "అమెరికాతో మనం చాలా బాగా ఆడడం, అమెరికాకు మనం గట్టిపోటీ యివ్వడం నిశ్చయం, నిశ్చయం" అని అన్నారు.

శ్రీ కృష్ణన్ గతరాత్రి ఇక్కడకువచ్చారు. భారత డేవిస్‌కప్ జట్టులోని ఇతర ఆటగాళ్లు ముఖర్జీ, ప్రేమ్‌జిత్‌లాల్ ఈవరకే యిక్కడకు వచ్చివున్నారు. ఇంకా అనేకమంది వర్ధమాన క్రీడాకారులు ఇక్కడ తీవ్ర శిక్షణ పొందుతున్నారు.

ఆస్ట్రేలియా ఆటగాళ్ళపై ఊహాగానం

మెల్బోర్న్, అక్టోబర్ 15: డిసెంబర్‌లో ఎడిలైడ్‌లో జరుగగల డేవిస్‌కప్ కట్టకడపటి రవుండ్‌లో పోటీచెయ్యగల ఆస్ట్రేలియా టీమ్‌లో (నిరుటి విజేతలు) ఆర్. ఎమర్సన్, ఏ. ఫ్రేజర్, ఎఫ్. స్టోలేలువుండడం సహజమని ఆస్ట్రేలియాబట్టు నాన్‌ప్లేయింగ్ కెప్టెన్ హారీహ్మన్ నేడిక్కడ అన్నారు.

ఆస్ట్రేలియా డేవిస్‌కప్ సెంక్షన్‌కమిటీ సభ్యులలో ఒకరు తన అభిప్రాయాన్ని యింత గట్టిగా చెప్పడం ఇదే మొదటిసారి.

విజయనగరంకు క్రికెట్ కప్

హైదరాబాద్ పోటీలో పటౌడీ ప్రజ్ఞ

హైదరాబాద్, అక్టోబరు 15: ఆసీసీ యేటెడ్ సిమెంటుకంపెనీటీమును (నిరుట విజేతలు) విజయనగరం ఎలెవన్ నేడిక్కడ ఐదు వికెట్లు లేదాతో ఓడించి మొయిన్ ఉద్దౌలా గోల్డ్‌కప్‌ను చేజట్టింది.

ఫతేమైదాన్ లో మూడురోజులు జరిగిన ఈ మ్యాచ్ "టీ" వేళకు 15 నిమిషాలముందే పూర్తి అయింది. విజయనగరంబట్టు కెప్టెన్ పటౌడీసహ్ రెండవ ఇన్నింగ్స్‌లో 61 పరుగులు గావించి తనజట్టు విజయానికి ప్రధాన కారకులైనారు.

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ శ్రీ నగేష్ విజేతలకు ట్రాఫీ బహూకరించారు.

స్కోరు సంగ్రహస్వరూప మిది:

ఏ. సి. సి: మొదటి ఇన్నింగ్స్ -125

[నడ్కర్ణి 67, బోర్డే 24 పరుగులకు ఐదువికెట్లు నష్టపరిచారు].

విజయనగరం ఎలెవన్: మొదటి ఇన్నింగ్స్ 105.

[కాడ్బెట్, నడ్కర్ణి చెరొనాలుగు వికెట్లు నష్టపరిచారు.]

ఏ. సి. సి: రెండవ ఇన్నింగ్స్-148.

[నర్దేశాయ్ 54, సి. జి. బోర్డే 48 పరుగులకు ఆరువికెట్లు నష్టపరిచారు]

విజయనగరం: రెండవ ఇన్నింగ్స్-ఐదు వికెట్లకు 169.

[కుందరం-35, సలీం దురానీ-25, మంజ్రేకర్ 28 పటౌడీ, 61; ఆర్. జి. నడ్కర్ణి 48 పరుగులకు రెండువికెట్లు నష్టపరిచారు.]

ఢిల్లీ సోకర్ సెమి ఫైనల్లో పంజాబ్

మఫత్‌లాల్ మిల్సుపై గెలుపు

న్యూఢిల్లీ, అక్టోబర్ 15: నేడిక్కడ ఢిల్లీక్లబ్ మిల్స్ ఫుట్‌బాల్ టోర్నమెంటులో పంజాబ్ పోలీసు, మఫత్‌లాల్ మిల్స్‌ను (బొంబాయి నిరుటిజేతలు) 2-1 గోలులో ఓడించి సెమిఫైనల్సు చేరుకొన్నారు.

పంజాబ్‌వారు ఆట మొదటిభాగంలోనే రెండు గోలులూ చేసింది. ఆట మరి రెండు నిమిషాలలో ముగియునున్నదనగా మఫత్‌లాల్ ఒకగోలు చేసింది.

కె. కృష్ణమూర్తికి ఛాంపియన్ షిప్

కాకినాడ చదరంగపుపోటీలు

కాకినాడ, అక్టోబరు 14: వైశ్యయువజనసంఘం ఆధ్వర్యాన స్విస్ పద్ధతిన గత వారం నిర్వహించబడిన చదరంగపు పోటీలలో కె. కృష్ణమూర్తి 6పాయింట్లతో ప్రథములగావచ్చి ఛాంపియన్‌షిప్ సాధించారు. పి. రామమోహనరావు 5½ పాయింట్లతో ద్వితీయులుగావచ్చారు. ఇంకా జి. యస్. యస్. మూర్తికి 5½పాయింట్లు. కె. రామకృష్ణారావుకు 5 పాయింట్లు, జి. రాములుకు 5 పాయింట్లు వచ్చాయి. సై, యం. వి. ఏ. పోలులో శ్రీ పైడా వెంకటనారాయణ అధ్యక్షతను జరిగిన బహుమతిప్రదాన సభలో శ్రీ బంగారు శోభనాద్రి విజేతలకుబహుమతులువంచిపెట్టారు. (స్వ.)

ప్రణాళికా సంఘం సంస్కరణ అవసరం

మాజీ ఆడిటర్ జనరల్ చాందా సూచన

బొంబాయి, అక్టోబర్ 15: ప్రణాళికాసంఘం పెరిగిపోయిన తీరును విమర్శించిన ప్రధానమంత్రి, దానిని సంస్కరించటానికి ఏమైనా చేస్తారేమో చూడవలెనన్నీ, అటువంటి దేమీ జరగదని వ్యక్తిగతంగాతమఅభిప్రాయమనీ పూర్వం ఆడిటర్ జనరల్‌గా ఉండిన శ్రీ ఎ. కె. చాందా అన్నారు.

'స్వేచ్ఛావ్యాపారవాదుల సంఘం' ఆధ్వర్యాన ఒక సభలో ఉపన్యసిస్తూ శ్రీ చాందా ప్లానింగ్ కమీషనూ, ప్రభుత్వమూ పనిచేస్తున్న తీరునూ, అనుసరిస్తున్న విధానాలనూ తీవ్రంగా విమర్శించారు.

ఉద్యోగాలనుంచి నిరమించుకున్నతర్వాత ప్రభుత్వవిధానాలను విమర్శించటం ఐ. సి. ఎస్. ఉద్యోగులకు ఒక ఫాషన్ అయిందనీ. అట్లాగాక ఉద్యోగాలలో వుండగానే నిర్మాణాత్మకంగా వారేమైనా చేయటం మంచిదికాదా అని ఒకరు చివరలో ప్రశ్నించగా, తమకుసంబంధించినంతవరకూ ఇప్పుడు చెబుతున్నదే మొదటినుంచీ చెబుతూ వచ్చారని శ్రీ చాందా అన్నారు.

ప్లానింగ్ కమిషన్‌గురించి శ్రీ చాందా ఇట్లా అన్నారు: 500 ఉద్యోగులు, వారు కాక ఇతరసిబ్బందితో అదొక బ్రహ్మాండమైన సంస్థ అయింది. సారీనా కోటిరూపాయలు దీని క్రింద ఖర్చు అవుతున్నాయి. బోలెడు డబ్బు పెట్టికట్టిన పెద్ద భవంతిలో దాని ఉనికి. రాజ్యాంగరీత్యా దానికి ఎట్టి అధికారమూలేకపోయినా వివిధమంత్రిత్వ శాఖల అధికారాలను అది భుక్తం చేసుకొంటున్నది. కేంద్రానికీ రాష్ట్రానికూ మధ్య సంబంధాలను చెడగొడుతున్నది.

ప్రస్తుత ధోరణినిబట్టి చూస్తే అనతి కాలంలోనే అది కూడా 14 మంది సభ్యులుగల సంస్థకాగలదనీ (కేంద్ర మంత్రిమండలివలె) మంత్రులకూ తదితరులకూ అందులో చెరి సగంస్థానాలు వుండగలవనీ అనిపిస్తున్నది. ఆ రీత్యా క్రమంగా ప్రభుత్వశాఖల పనులలో కలుగజేసుకోవటం, ప్లానింగ్‌కు ఎంతమాత్రం సంబంధించని విషయాలలోనే నిమగ్నం కావటం జరుగుతుం దనిపిస్తోంది.

ఈ విధమైన పరిణామానికి ప్లానింగ్ కమిషన్ అంటే ఏర్పడినమోజు, అందులో సభ్యత్వం పొందటానికి మంత్రులు చూపే తహతహే కొంతవరకూ కారణం.

శ్రీయుతులు టి. టి. కృష్ణమాచారి, వి. కె. ఆర్. వి. రావ్, అశోక్ మెహతా కమీషన్ సభ్యులు అయినందువల్ల దాని 'సామ్రాజ్య నిర్మాణ ధోరణులు' మారతాయా అనేది అనుమానమే.

ఒకరికి పదిమంది కార్యదర్శులు!

పిమ్మట శ్రీ చాందా కేంద్ర ప్రభుత్వంలో కార్యదర్శులసంఖ్య పెరిగిపోవటం గురించి ప్రస్తావించారు. ఒక్కొక్క మంత్రిత్వశాఖ లెలుపు రు కార్యదర్శుల ఆజ్ఞాయితీలో వుంటోంది. సమర్థమైన పరిపాలనకు వివిధ సంఘాలు సూచించినదానికి ఇది విరుద్ధం. బ్రిటిష్ విదేశాంగకార్యాలయం ఒక్క అధికారి ఆజ్ఞాయితీ క్రింద వుంటుంది. మన విదేశీ వ్యవహారాల శాఖలో ఒక ప్రధాన కార్యదర్శి, ముగ్గురు కార్యదర్శులు వున్నారు. ఇతర మంత్రిత్వశాఖలలోనూ, రాష్ట్రాలలోనూ కూడా ఇదేపరిస్థితి, లెక్కలు తీసి చూస్తే కార్యదర్శులు, సంయుక్త కార్యదర్శులు, అదనపు కార్యదర్శులు, ఉపకార్యదర్శులు, సహాయకార్యదర్శులు పెరిగినరేటు దేశంలో జనాభా పెరిగిన రేటుకంటే అధికంగా వున్నట్లు తేలుతోంది. ఈ సంఖ్య పెరుగుదలతోపాటు ఉద్యోగులు నిర్ణయాలు చేయటానికి వెనుదీయటం కూడా అధికం అయింది. అందుకు కారణం తమ ఉద్యోగులు చేసిన దానికి బాధ్యతను వహించటానికి మంత్రులు నిరాకరించటమే.

ప్రభుత్వ విధానాలు

అటుపైన శ్రీ చాందా ప్రభుత్వ విధానాలను విమర్శించుతూ ఇట్లా అన్నారు: ప్రభుత్వ యాజమాన్యాన్నగల సంస్థలలో ప్రజలకూ, సహాయంచేస్తే విదేశీయులకూ వాటాలు వుండాలి. హిందూస్తాన్ స్టీల్స్‌కూ, హిందూస్తాన్ మెషిన్ టూల్స్‌కూ మొట్టమొదటి చైర్మన్‌గా గడ

దేశంలోనే యుద్ధ నౌక నిర్మాణం

పథకాలు రూపొందించబడుతున్నవని రక్షణ ఉత్పత్తిమంత్రి శ్రీ రఘురామయ్య ప్రకటన

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్నం, అక్టోబర్ 16: విదేశీ సహకారంతో మన దేశంలోనే యుద్ధనౌకను నిర్మించేందుకు పథకాలు రూపొందించబడుతున్నవి. ఇవి ప్రారంభించినట్లయితే ఒక సంవత్సరంలో యుద్ధ నౌక నిర్మించబడుతుంది, అని కేంద్ర రక్షణ ఉత్పత్తిశాఖ మంత్రి శ్రీ కె. రఘురామయ్య నిన్న ఇక్కడ చెప్పారు.

స్థానిక నౌకాదళ స్థావరం తాలూకు అధికార్లు, నావికుల నుద్దేశించి మాట్లాడుతూ నౌకాదళంలో చేరిన వారికి శిక్షణ కేంద్రమును (రు 2 కోట్ల ఖర్చుతో) విశాఖపట్నంలో నిర్మించడము ఖాయమేనని, రు 30 లక్షల ఖర్చుతో నౌకాదళం తాలూకు కార్యాలయ, రు 1 కోటి ఖర్చుతో 'వార్ఫ్'ల నిర్మాణము వచ్చే ఏడాది ప్రారంభమునుండి ప్రారంభించబడుతుందనీ మంత్రి శ్రీ రఘురామయ్య చెప్పారు.

ఆయన ఇంకా యిలా అన్నారు. రక్షణశాఖకు కావలసిన అన్నిరకాల ఆయుధాల ఉత్పత్తి దేశములో ప్రారంభమైనదని. రక్షణోత్పత్తిలో లోటును పూర్తిచేసుకోవలసిన విషయం ప్రభుత్వానికి బాగా తెలుసు.

రష్యా సహకారముతో మిగ్ యుద్ధవిమానాలు నిర్మించబడుతున్నవి. మన దేశపరిస్థితులకు, వాతావరణానికి తగినట్లుగా ఈ మిగ్ విమానాలు రూపొందించబడుతవి. ఈ విమానాలు ఎలాంటి వాతావరణంలోనైనా ఉపయోగించుకునేందుకు వీలుగానే వుంటాయి. ఆయుధాల ఫాక్టరీలు యిప్పుడు రాత్రింబగళ్లు పని చేస్తున్నాయి.

సరుకుల నౌక జల ప్రవేశోత్సవం

ఇక్కడ హిందూస్తాన్ నౌకా నిర్మాణ కేంద్రములో నిర్మించబడిన 39 వ సరుకుల నౌక "స్టేట్ ఆఫ్ మధ్యప్రదేశ్" కు కేంద్ర రక్షణ ఉత్పత్తి మంత్రి శ్రీ రఘురామయ్య నిన్న ఉదయం జల ప్రవేశోత్సవం జరిపారు.

ఇంతవరకు హిందూస్తాన్ నౌకా నిర్మాణ కేంద్రము 2,60,000 టన్నుల మొత్తం తూకంగల నౌకలను నిర్మించి యిచ్చింది. ఈ కేంద్రము నిర్మించిన నౌకల తూకము. ఇప్పుడు దేశంలో ఏమోదు చేయబడిన నౌకల మొత్తం తూకంలో 18 శాతము.

నౌకా నిర్మాణ కేంద్రము మేనేజింగ్ డైరెక్టరు శ్రీ పి. సి. రవుత్ మంత్రికి స్వాగతం చెబుతూ, చెప్పుకోతగిన అనుషంగిక పరిశ్రమ యేదీ లేకపోయినప్పటికీ, మొత్తము మీద జరిగిన పారిశ్రామికాభివృద్ధి దృష్ట్యా నౌకా నిర్మాణ పరిశ్రమలో పాల్గొనబడిన అభివృద్ధి సంతృప్తికరంగా వున్నదన్నారు. ఆర్థిక సమన్వయశాఖ ఉపమంత్రి శ్రీ ఆర్. జగన్నాథరావు కూడా ఈ సందర్భంగా జరిగిన సభకు హాజరయినారు.

స్థానిక నౌకా నిర్మాణ కేంద్రంలో 1962-63 లో రు 1493.22 లక్షల విలువకు ఉత్పత్తి జరిగినదనీ, ఈ కేంద్రంలో నౌకల నిర్మాణానికిగాను ప్రభుత్వం యిచ్చే సబ్సిడీ శాతం క్రమంగా తగ్గినదనీ శ్రీరవుత్ చెప్పారు. డీసెల్ ఇంజన్ల కర్మాగార స్థాపనకు ప్రాథమిక నివ్వడము అవసరమని అయన నొక్కి వక్కాణించారు. విదేశీద్రవ్యము, దేశీయపరికరాలు, సామగ్రి చాలా కొరతగా వున్నదనీ సాధ్యమైనంత త్వరలో డీసెల్ ఇంజన్ల కర్మాగారాన్ని ప్రారంభించాలని శ్రీ రవుత్ చెప్పారు. భారత షిప్పింగ్ కార్పొరేషన్ మరో 6 నౌకల నిర్మాణానికి ఆర్డరివ్వబడిందని ప్రకటించారు.

భారత షిప్పింగ్ కార్పొరేషన్ చీఫ్ టెక్నికల్ సూపరింటెండెంటు శ్రీ పి. ఎస్. రఘవాడి, నౌకా నిర్మాణ కేంద్రము యూనియన్ వారిని అభినందిస్తూ, కార్పొరేషన్‌కు 29 నౌకలున్నాయనీ, ఈ నౌకలు 5 ఖండాలకు పోయివస్తున్నాయనీ చెప్పారు. భారత్‌లోని నూనెబావి కర్మాగారాలకు ముడి సరుకును తెచ్చే నిమిత్తము షిప్పింగ్ కార్పొరేషన్ "సూపర్ టాంకర్"ను తీసుకుంటుందనీ, కోస్తా వెంట బొగ్గును రవాణా చేసుకుంటుందనీ ప్రత్యేకంగా రూపొందించబడిన సమయంలో 6 నౌకలను కూడా తీసుకుంటుందనీ, వచ్చే కొద్దిసంవత్సరాలలో మొత్తము 22 నౌకలను తీసుకుంటున్నదని శ్రీ రఘవాడి చెప్పారు.

మంత్రి శ్రీ రఘురామయ్య తమకిచ్చిన స్వాగతానికి సమాధానమిస్తూ, వాణిజ్య నౌకా బలము రక్షణావసరాలలో ఒక భాగమనీ, ఈ కాలంలో నౌకాదళ దిగుమతికి మనదేశము ఏ విదేశముపైన ఆధారపడజాలదని చెప్పారు. రక్షణావసరాలకు పనికివచ్చే నౌకలను విదేశీ సహకారముతో యిప్పుడు మజగాన్ నిర్మిస్తున్నామన్నారు. ఇక్కడ డీసెల్ ఇంజన్ల కర్మాగారం వెలుగొల్పబడినప్పుడు, అది ప్రభుత్వానికి సమ్మతమైన విధంగా వుండేందుకు నీలుగా ఎప్పుడూ డీసెల్ ఇంజన్లకు గిరాకీ వుండేట్లుగా హిందూస్తాన్ నౌకానిర్మాణ కేంద్రము చూడాలనీ. అనుషంగిక పరిశ్రమల స్థాపనావశ్యకతను ప్రభుత్వము బాగా ఎఱిగివున్నదనీ, అధునిక నౌకలు నిర్మాణంలో ఇతరదేశాలతో సరిసమానంగా మనదేశం పురోగమించేందుకు ప్రభుత్వము పథకాలను పరిశీలిస్తున్నదని మంత్రి శ్రీ రఘురామయ్య చెప్పారు.

ఉగండా తొలి అధ్యక్షులుగా శ్రీ కబాకా (బుగండా) కంపాలా నగరంలో ఈ నెల 8 వ తేదీన అధికార ప్రమాణస్వీకారం చేశారు. కొత్తగా స్వాతంత్ర్యం పొందిన ఉగండా బ్రిటిష్ కామన్‌వెల్తులో సభ్యత్వాన్ని కలిగివుంది.

ఐక్యరాజ్యసమితిలో భారత ప్రతినిధి శ్రీ బి. ఎన్. చక్రవర్తి సమితి సర్వసభ్య సమావేశంలో దక్షిణ ఆఫ్రికా సమస్యపై ఈనెల 11 వ తేదీన ప్రసంగించారు. —యు.పి.ఐ.

రవాణా సదుపాయాలకు మరో రు. 600 కోట్లు

ఆమోదం పొందిన కార్యక్రమాలకయ్యే ఖర్చుల అంచనా: ప్రణాళికాసంఘ సమీక్ష

న్యూఢిల్లీ, అక్టోబరు 15: రవాణా సదుపాయాల అభివృద్ధికి తృతీయ పంచవర్ష ప్రణాళికలో రు 1486 కోట్లు కేటాయించగా, రు 2000 కోట్లవరకూ ఖర్చు చేయవలసి వస్తుందని ఇప్పుడు భావిస్తున్నారు.

ప్రణాళిక ప్రగతిని, అంచనాలను ఈ మధ్య కాలంలో పరిశీలించిన దరిమిలా, రవాణా సదుపాయాల విషయమై ఆమోదించిన కార్యక్రమాలకు సుమారు రు 2070 కోట్లు ఖర్చు చేయవలసి వస్తుందని తేలింది.

ఈ కార్యక్రమాలకు రు 1630 కోట్లు ఖర్చు చేయవలసి ఉంటుందని ఆదిలో అంచనా వేయటం జరిగింది. ప్రణాళిక మొదటి మూడు సంవత్సరాలలో రు 1085 కోట్లు ఖర్చు కాగలదని అంచనా.

ప్రణాళిక మొదటి రెండు సంవత్సరాలలో కంటే ఇప్పుడు రవాణా సదుపాయాల పరిస్థితి బాగా అభివృద్ధి చెందినట్లు పరిశీలనలో తేలింది. రైల్వేలు 1960-61 లో 15 కోట్ల 38 లక్షల టన్నుల సరుకులు చేరవేయగా, 1962-63 లో 17 కోట్ల 47 లక్షల టన్నుల సరుకు చేరవేశాయి. 1963-64 లో ఇవి 19 కోట్ల 15 లక్షల టన్నుల సరుకులు రవాణా చేయవచ్చునని అంచనా.

రైల్వేలు 1960-61 లో 4 కోట్ల 97 లక్షల బొగ్గు రవాణా చేయగా, 1962-63 లో 6 కోట్ల 2 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేశాయి. బొగ్గు రవాణా పరిస్థితి 1962 నవంబరు మాసం నుంచి మరింత అభివృద్ధి చెందినట్లు తెలిసింది. దాదాపు అన్ని బొగ్గు గనుల నుంచి రైల్వేలు తమకు నిర్ణయించబడిన లక్ష్యాలకు మించి బొగ్గు రవాణా చేశాయి. అత్యవసర పరిస్థితి ఏర్పడిన దరిమిలా రవాణా సదుపాయాలు ముఖ్యంగా రైల్వేలు నిర్వహించవలసిన పనులు విపరీతంగా పెరిగినా ఈ అభివృద్ధిని సాధించటం జరిగింది.

మొదటి మూడు ప్రణాళికలలో, రవాణా సదుపాయాలకు సంబంధించిన పథకాలు తయారుచేయటంలో గడించిన అనుభవాన్ని ప్రణాళికా సంఘం ఇటీవల సమీక్షించిందనీ, ఈ పథకరచనను సట్టుదిట్టంచేసే మార్గాలను పరిశీలించిందనీ తెలియవచ్చింది. ఉత్తరోత్తరా రవాణా అవసరాలనుగూర్చి జాగ్రత్తగా అంచనాలు వేయడానికి, వివిధరకాల రవాణాసదుపాయాల అభివృద్ధికి దీర్ఘకాలిక పథకాలు రూపొందించడానికి సాంకేతిక, ఆర్థిక పరిశీలనా కార్యక్రమాన్ని ఒకటి ప్రణాళికా సంఘం తయారుచేసింది. రైల్వే రవాణాశాఖల సహకారంతో ప్రణాళికా సంఘంలో ఏర్పాటైన సమష్టిసాంతిక బృందం ఈ పరిశీలనా కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది.

రైల్వేకార్యక్రమాల ఖర్చులను గూర్చి ఇప్పుడు అందిన సమాచారాన్నిబట్టి, ఈ ప్రణాళిక మూడవ సంవత్సరాంతానికి రు 654 కోట్లు ఖర్చుకావచ్చునని తెలుస్తోంది. ప్రణాళికలో ఈ కార్యక్రమాలకు రు 890 కోట్లు కేటాయించగా, రు 1196 కోట్లు ఖర్చు కాగలదని సవరణ అంచనాలు తెల్పుతున్నాయి. 1964-65 సంవత్సరంలో రు 266 కోట్లు, 1965-66 లో రు 276 కోట్లు ఈ కార్యక్రమాలకు ఖర్చు చేయవలసి వస్తుందని అంచనా: అనగా తృతీయప్రణాళిక అంతానికి రైల్వేలు రు 1196 కోట్లు ఖర్చుచేస్తాయన్నమాట. అయితే రవాణాదారుల అభివృద్ధికార్యక్రమాల ఖర్చులుమాత్రం కొంత తగ్గవచ్చు.

లాతితిల్లా ప్రాంతంలో పాక్ సైనిక సన్నాహాలు

భారత్ నిరసన: దౌత్యవర్గాలద్వారా సరిహద్దు నిర్ణయించుకునేందుకు కరాచీ విముఖత

న్యూఢిల్లీ, అక్టోబర్ 15:

అస్సాం-తూర్పుపాకిస్తాన్ సరిహద్దులోని లాతితిల్లా ప్రాంతంలో పాకిస్తాన్ ఇంకా సైనికసన్నాహాలు కొనసాగిస్తూనే వున్నందుకు నిరసన తెల్పుతూ భారతదేశం పాకిస్తాన్ ప్రభుత్వానికి నిన్న నోటపత్రం పంపినట్లు తెలియవచ్చింది.

ఆ ప్రాంతంలో యుద్ధవిరమణను సుస్థిరం చేసే చర్యలు తీసుకొనడానికి బదులు, కందకాలు త్రవ్వటం, సైనికబలాలను ముందుకు తరలించటంవంటి చర్యలు కొనసాగుతున్నాయని ఈ పత్రం పేర్కొన్నట్లుకూడా తెలిసింది.

లాతితిల్లాప్రాంతంలో తటస్థించిన సంఘర్షణలకు భారతదేశమే బాధ్యత వహించవలసి ఉంటుందంటూ ఇటీవల పంపిన ఒకపత్రంలో పాకిస్తాన్ చేసిన ఆరోపణలను భారత ప్రభుత్వం తన ఈ పత్రంలో ఖండించింది. భారతీయులే కాల్పులు ప్రారంభించటంగాని, భారత సైనికదళాలు దురాక్రమణ జరపటంగాని చేయలేదని స్పష్టం చేసింది.

యుద్ధ విరమణ ఏర్పాట్లను పటిష్టం చేసేవిషయం పరిశీలించేందుకు ఉన్నత సైనికాధికారుల స్థాయిలో సమావేశం జరగాలన్న సూచనను పాకిస్తాన్ ఇంతవరకూ అంగీకరించకపోవడాన్నికూడా ఈ పత్రం పేర్కొన్నది.

ఉద్రిక్తతను నిర్మూలించేందుకు తూర్పు సరిహద్దును వీలైనంత తొందరగా దౌత్యవర్గాలద్వారా నిర్ణయించుకోవాలని భారతదేశం పాకిస్తాన్ ప్రభుత్వానికి ఇదివరకే సూచించింది.

టుమాబిల్ గస్తీ కేంద్రంలో ప్రశాంతత

షిల్లాంగ్, అక్టోబరు 15:—తూర్పు పాకిస్తాన్ సరిహద్దులో ఈ 12 వ తేదీ మధ్యాహ్నం పాకిస్తానీల దాడికి గురియైన చిట్టచివరి భారతీయ గస్తీ కేంద్రమైన టుమాబిల్‌లో పరిస్థితి నేడు ప్రశాంతంగా ఉంది.

పాకిస్తానీ దుండగులు ఆ కేంద్రంమీద దాడి జరిపి, అస్సాం సరిహద్దు రక్షకదళం పన్చేలోగా, అక్కడ ఉన్న ఆస్తిపాస్తులను ధ్వంసం చేసి, కొన్ని పత్రాలు అపహరించుకొని పారిపోయారు.

ఈ దాడి జరిగినప్పుడు టమ గస్తీ కేంద్రం వద్ద ఉండి సైనిక చర్యలు నిర్వహించిన తూర్పు పాకిస్తాన్ రైఫిల్‌మన్, సాయుధ రక్షకులు కూడా అంతర్ధానమయ్యారు. భారత భూభాగంలో అక్రమంగా ప్రవేశించినందుకు భారతీయ అధికారులు ఆ ఖైదీలు ఇచ్చిన 103 పాకిస్తానీలు ఈ దాడిలో పాల్గొన్నారు. వీరిని దర్రాంగ్ జిల్లా నుంచి సరిహద్దులోని ఈ ప్రాంతానికి తీసుకొనిరావటం జరిగింది.

దాడి అనంతరం ఎవరికీ చెందని ప్రాంతంలో వీరు 54 గంటలపాటు తిష్ఠవేసి, నిన్న సాయంత్రం వెళ్లిపోయారు.

పాక్-చైనాల మధ్య విమానయానానికి చిక్కులు

హాంకాంగ్, అక్టోబరు 15:—ఇటీవల కుదిరిన ఒప్పందాన్ని అనుసరించి పాకిస్తాన్-చైనాల మధ్య విమాన సదుపాయాలు ప్రారంభించడానికి ఇంకా "చాలా చిక్కులు" పరిష్కారం కావలసి ఉన్నాయని పెకింగ్‌లో జరిగిన జాతీయ దినోత్సవాలలో పాల్గొన్న పాకిస్తానీ ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ అక్తారుద్దీన్ అహమ్మద్ కరాచీకి బయలుదేరివెళ్లే ముందుకు ఇక్కడ విలేఖరులకు తెలియచేశారు.

శ్రీ అహమ్మద్ పాకిస్తాని జాతీయ శాసన సభ సభ్యుడు. 1964 జూన్ నెల నుంచి పాక్-చైనాల మధ్య ప్రారంభం కావలసిన విమానయాన సదుపాయాలను నిర్వహించేందుకు బ్రిటన్ నుంచిగాని, ఫ్రాన్సు నుంచి గాని విమానాలు కొనాలని చైనా ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆయన చెప్పారు.

ఈ మార్గంలో పాకిస్తాన్ ఇంటర్‌నేషనల్ ఎయిర్‌లైన్స్ సంస్థ బోయింగ్ 720 విమానాలు నడపదలచిందని శ్రీ అహమ్మద్ వెల్లడించారు.

జయపూర్, అక్టోబర్ 15: అఖిల భారత సంస్కృత సాహిత్య సమ్మేళనం నవంబరు 3 వ తేదీన ఇక్కడ శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి అధ్యక్షతన జరుగుతుంది.

పచ్చేఏడాదిప్రథమార్థంలో పంచాయతీ ఎన్నికలు

డా॥ చెన్నారెడ్డి ప్రకటన: బాలెట్ లపై గుర్తుపెట్టే పద్ధతి అమలుకు నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 16: ప్రణాళికలు, పంచాయతీరాజ్య మంత్రి డాక్టరు ఆంచెన్నారెడ్డి నిన్నపాయంత్రం వచ్చే సంవత్సరము ప్రథమార్థంలో పేర్కొంటి పంచాయతీలకు, సమితులకు ఎన్నికలు జరుగగలవని, బాలెట్‌పత్రాలపై గుర్తుపెట్టే పద్ధతిని అనుసరించాలని ప్రభుత్వమువారు నిశ్చయించినట్లు ప్రకటించారు.

రెండురోజులనుండి జరుగుతున్న పంచాయతీ రాజ్య నిర్వాహకుల ప్రాంతీయ సమావేశమును ముగింపుచేస్తూ పంచాయతీలు, జిల్లా పరిషత్‌లు ఇకముందు సర్వసభ్య సమావేశాల్లో అజెండాలోని అంశాలుగాక రెండురోజులపాటు తమ సంస్థలుగూర్చి చర్చించుకోవచ్చునని వ్రణాళికల మంత్రి చెప్పారు.

పంచాయతీరాజ్య సిబ్బంది పనినిగూర్చి ప్రస్తావించి బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్లు విధినిర్వహణలో వెనుకబడరని ఆశిస్తున్నట్లు మంత్రి అన్నారు. పంచాయతీసంస్థల సిఫార్సులను ప్రభుత్వము సానుభూతితో పరిశీలించి శీఘ్రంగా చర్య తీసుకోగలమని చెప్పారు.

సమితులు, పరిషత్‌లకేగాక సజాయితీతో, ప్రతిభతో పనిచేసే సిబ్బందిని ప్రభుత్వము ప్రోత్సహించగలదని మంత్రి చెప్పారు.

పంచాయతీరాజ్య కమిషనర్ శ్రీ అనంతరామన్ మాట్లాడుతూ వివిధ సంస్థల్ద్వారా సమాజసేవ చేయగల్గడము తమ అదృష్టమని చెప్పారు.

అంతకుముందు ముఖ్యసభ కార్యాచరణ బృందాలు ఇచ్చిన సిఫార్సులను చర్చించారు.

కార్యనిర్వాహకుల ఎన్నిక ఏకగ్రీవముగా జరుగుటకు వీలుగా పంచాయతీలకు బహుమతులు ఇచ్చే పథకమును పంచాయతీలకు సంబంధించిన బృందము సిఫార్సు చేసింది.

ఖమ్మంజిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ జె. వెంగళరావు వందన సమర్పణ చేశారు.

చైనా - భారత్ సరిహద్దు సమస్య

తెయిరో ప్రకటనపై సబీతో హుస్సేన్ చర్చ

తెయిరో, అక్టోబరు 15: భారత రాయబారి శ్రీ ఆణిం హుస్సేన్ నేడు ఆరబ్ రిపబ్లిక్ ఉప విదేశాంగమంత్రి శ్రీ జల్‌ఫికర్ సబీతో మంతనాలు సాగించారు.

ఈ సందర్భంలో ఏలు శ్రీ నాసర్—శ్రీమతి బండారనాయకేలు చేసిన సమష్టి ప్రకటనలో తటస్థరాజ్యాల సమావేశం ప్రతిపాదనను గూర్చి చర్చించినట్లు తెలుస్తున్నది. అంతేగాక చైనా-భారత్ సరిహద్దు వివాదాన్ని గూర్చి ఆ ఇద్దరు నాయకులు చర్చించిన అంశాలనుగూర్చి, చర్చల ఫలితాలను గూర్చి గూడా ఈ సందర్భంలో వీరు ప్రస్తావించి వుంటారని అభిజ్ఞులు అనుకుంటున్నారు.

శ్రీనాసర్, శ్రీమతి బండారనాయకే చర్చలో శ్రీ సబ్రీగూడా పాల్గొన్నారు.

సమష్టి విపణితో భారత్ వ్యాపారం

కొన్ని సరుకులపై టారిఫ్ నిర్బంధాల తగ్గింపు: విపణి మంత్రిమండలి నిర్ణయం

(బ్రసెల్స్, అక్టోబర్ 15:

భారతదేశంనుంచి సమష్టివిపణి దేశాలు దిగుమతి చేసుకుంటున్న అనేకరకాల వస్తువులమీద, సరుకులమీద టారిఫ్ నిర్బంధాలను తగ్గించడానికి ఆ విపణితాలూకు మంత్రుల మండలి నిర్ణయించినట్లు రూఢిగా తెలుస్తున్నది.

అయితే యేయే సరుకులమీద ఈ నిర్బంధాలు తగ్గించబడింది ఇంకా వివరంగా తెలియరాలేదు; కాని అల్లం, అవిసెగింజలు, ఆముదం, పుగాకు, నూనెలు, కూరలు మొదలైనవాటిమీద ఈ టారిఫ్ నిర్బంధాలు కొంతమేరకు తగ్గించబడినట్లు తెలియవస్తున్నది.

ఈ నిర్బంధాలు రెండు సంవత్సరాలపాటు అమలులో వుంటాయని గూడా అభిజ్ఞులు పేర్కొంటున్నారు. అయితే ఈ సౌకర్యాలు అమలులోకి వచ్చేముందు ఈ విపణితో అనుబంధం కలిగివున్న 18 సభ్య రాజ్యాలకు గూడా ఇందుకు అంగీకరించవలసి వుంటుంది.

వ్యాపార నిర్బంధాలవల్ల కల్గుతున్న కష్టం

భారతరాయబారి వివరణ

పశ్చిమ జర్మనీలో భారత రాయబారిగా వున్న శ్రీ అచ్యుతమేనన్ నిన్న పశ్చిమబెర్లిన్‌లో మాట్లాడుతూ, సమష్టి రాజ్యాలతో భారతదేశం వ్యాపారం దెబ్బతింటున్నందువల్ల, ముఖ్యంగా పశ్చిమ జర్మనీతో భారతదేశం వ్యాపారం దెబ్బతింటున్నందువల్ల ఏర్పడుతున్న కష్టాలను, నష్టాలనుగూర్చి వివరించారు. సమష్టివిపణి దేశాలనుండి భారత్‌కు సరుకులు పెరుగుతున్నట్లే, భారత్‌నుంచి గూడా సమష్టిదేశాలకు సరుకులు పెరగాలని, ప్రస్తుతం ఈ పరిస్థితి అస్తవ్యస్తంగావుండి, దాదాపు నష్టదాయకమని పస్తున్నదని శ్రీ మేనన్ వివరించారు.

సమితి లో చైనా సమస్య

సర్వ ప్రతినిధిసభలో తీర్మానం ప్రతిపాదన

ఐక్యరాజ్యసమితి, అక్టోబరు 15: ఐక్యరాజ్యసమితినుంచి కోమిటాంగ్ చైనాను వెళ్లగొట్టి, ఆ స్థానాన్ని కమ్యూనిస్టు చైనాకు అర్పించాలని కంబోడియా, అల్బేనియాలు సమితిలో ఒక తీర్మానాన్ని ప్రతిపాదించాయి.

ప్రస్తుం ఇట్టి తీర్మానాన్ని పరిశీలించి, రష్యాలు కలిసి ప్రతిపాదిస్తూ వుండేవి. కాని ఈ సంవత్సరం అల్బేనియా ఇందులో పాల్గొనకుంది. కంబోడియా అవేంలో చేరింది.

సమితి సాంకేతిక సహాయ విస్తరణ

సభ్యరాజ్యాలకు ధాంట్ విజ్ఞప్తి

ఐక్యరాజ్యసమితి, అక్టోబర్ 15: ఐక్యరాజ్యసమితి ప్రత్యేక నిధికి, సాంకేతికసహాయ విస్తరణకార్యక్రమాలకు భారతదేశం నేడు 30 లక్షలడాలర్ల ధనాన్ని విరాళంగాఇచ్చింది.

ఈ విరాళాన్ని ప్రకటిస్తూ భారత పరిధి శ్రీ చక్రవర్తి ఇట్లా అన్నారు: భారతదేశం డబ్బు ఇబ్బందుల్లో వుంది. అయినా సాంకేతిక సహాయ విస్తరణ కార్యక్రమాలలో మాకుగల ఆసక్తిని పురస్కరించుకొని ఈ విరాళాన్ని ప్రకటించాము. మామంతు విరాళాన్ని ఎప్పటికి అప్పుడు చెప్తూనే వుంటాము.

ఇప్పుడు ప్రకటించిన ఈ మొత్తంలో 21 లక్షం 50 వేల డాలర్లు ప్రత్యేకనిధికి విరాళంగాను మిగిలిన మొత్తం సాంకేతిక సహాయ విస్తరణ కార్యక్రమాల నిర్వహణకున్నూ జమచేస్తారు.

సమితి కార్యదర్శి శ్రీ ధాంట్ గూడా ఈ కార్యక్రమాలు నిర్వహణకు సభ్యరాజ్యాలు ఇలాంటికంగా విరాళాలు ఇవ్వాలని నేడు ఒక విజ్ఞప్తి చేశారు. 1964 లో ఈ కార్యక్రమాల నిర్వహణకు 15 కోట్ల డాలర్లు అనుకుంటున్నారు.

ఇంక్ అనకండి...
క్వింక్
అని అడగండి
ఇక ఒక్కటే పార్కర్ - X గారా — మీకు ప్రయోజనకరంగా మీ పెన్నకు తగినదిగా.
భారతదేశంలో తయారుచేయబడినది.
పార్కర్ కంపెనీ లిమిటెడ్
మద్రాసు 32
ఇది, ప్రపంచంలో ఎక్కువగా కోరబడే పెన్నకు సిరాను నింపుతుంది
ఏ పార్కర్ పెన్ కంపెనీ తయారు



ఒక మానవుని సుందరరూపమునకు చక్కగా దువ్విన ఒత్తయిన వెంట్రుకలే ఉదాహరణం. ఎల్లప్పుడు మీ వెంట్రుకలను బాగా దువ్వి మరియు కాల్కెమికాన్ హెయిర్‌క్రీము ఉపయోగించి ఆకర్షవంతంగా ఉంచండి.

లయ్‌జు
ఒక దివ్యమైన హెయిర్ క్రీమ్
ది కలకత్తా కెమికల్ కంపెనీ లిమిటెడ్, కలకత్తా-29.

దక్షిణ ఇండియా ఆఫీసు: 5/149, బ్రాడ్వే, మద్రాసు-1.

అహా...

ఎంత బాగుగా నున్న పరిశుభ్రతయో
కోలినోస్ సురక్షకమైన సురగు వల్లనే!

తుదకైన తీవ్రమును గడిపే అనులు కోలినోస్ సూపర్ వైట్ ఎన్నుకుంటారు... ఎందుకనగా, కోలినోస్ యందుగల సురుగుసు గరిగించే చర్య మాత్రమే దంతమీయం మరియు నోటిదుర్గంధం వారిమంచి సర్వదా సంతరించును. కనుక కోలినోస్ సూపర్ వైట్‌నే మీ టూత్ పేస్టుగా వాడుచూ ధృఢమైన నమ్మకతో నిబ్బరంగా వుండండి.

కోలినోస్‌తో చిరునవ్వులు-నమ్మకైన చిరునవ్వులు

లేక తుదకైన క్లోరోఫిల్ యొక్క అలదరించే పరిశుభ్రత మీకు కావలెనంటే ఇట్లు అడగండి.
క్రొత్త ఫార్ములా కోలినోస్ క్లోరోఫిల్.



దంతమీయమును అరికట్టి మీ శ్వాసమ దుర్గంధమును. మీ వక్షను

Registered User: GEOFFREY MANNERS & CO. LIMITED.

గంటల పంచాంగం

శ్రీ శోభకృన్నామ సం॥ ఆశ్వయుజ బహుళ అమావాస్య

1963 సం॥ అక్టోబరు 17 గురువారం

శు॥ అమావాస్య సా. 6-13; చిత్రా పూర్తి; వర్జ్యం ప. 1-39 ల 3-25 కు.

కార్తికమాసం

శు॥ పాడ్యమి అక్టోబరు 18 శుక్రవారం

శు॥ పాడ్యమి రా. 8-27; చిత్రా ఉ. 7-24; వర్జ్యం ప. 1-40 ల 3-27 కు.

ఆంధ్రపత్రిక

ఉరులేయవి యొనరించిన
పరవర యత్రియము తన మనంబుఁ గరుగు దా
పొరులకు నవి సేయకునికి
పరదారుఁడు పరమధర్మపథముఁ దెల్లన్.
(మహాభారతము)

శ్రీ శోభకృన్నామ సం॥ ఆశ్వయుజ బహుళ అమావాస్య గురువారం

అడినోవర్; ఆయన వారసుడు

పశ్చిమజర్మనీలో అడినోవర్ శకం అంతమైపోయింది. ఆయన ఇప్పుడు ఛాన్సలర్ పదవి వదలి పెట్టి, వారసుడుగా లడ్విగ్ ఎర్హార్డ్‌ను నియమించుకున్నారు; పశ్చిమజర్మనీ పార్లమెంటు ఎర్హార్డ్‌ను కొత్త ఛాన్సలర్‌గా ఎన్నుకున్నది. ఈ ఇద్దరు మహావ్యక్తుల మధ్య వున్న తేడాలను, అంతరాలను పురస్కరించుకొని చూస్తే పశ్చిమజర్మనీలో ఒకశకం అంతం కావడం ఇంకోశకం ప్రారంభం కావడం, ఒక్కసారి సంభవిస్తున్నవన్నే చెప్పవలసి వుంటుంది.

ఎందుచేతనంటే పశ్చిమ జర్మనీ పునరుద్ధరణకు యూరప్‌లోను, మిగతా ప్రపంచంలోను ఆదేశ గౌరవ ప్రతిష్ఠలు అధికం కావడానికి ఈ ఇద్దరు చేసినకృషి అపారమైనది. డాక్టర్ అడినోవర్ పశ్చిమజర్మనీని పాలించిన 14 సంవత్సరాలలో ఆ దేశం రాజకీయంగా, ఆర్థికంగా బలపడింది. రాజకీయంగా పశ్చిమ జర్మనీ అభ్యుదయానికి డాక్టర్ అడినోవర్ కారణం అయితే, ఆర్థికంగా ఆదేశం రెండవ ప్రపంచయుద్ధంవల్ల సంభవించిన సర్వనాశన పరిస్థితినుంచి పైకి వచ్చి, ప్రపంచ రాజ్యాలలో తిరిగి తలఎత్తి తిరగడానికి డాక్టర్ ఎర్హార్డ్ ప్రపంచించి అమలుజరిపిన ఆర్థిక విధానాలు కారణం అయినాయి. ఆయన కొత్తగా అమలుజరిపిన "సోషల్ మార్కెట్ ఎకానమీ" అనే ఆర్థిక సిద్ధాంతం పశ్చిమజర్మనీ సాధించిన అభ్యున్నతి ద్వారా ప్రపంచంలో ఘనమైన మన్ననలను పొందగలిగింది. అయితే డాక్టర్ అడినోవర్‌కు డాక్టర్ ఎర్హార్డ్‌కు మధ్య కొన్ని తేడాలు వున్నాయి. అడినోవర్ అధికారదర్పం పట్టుదల అధికంగా గలవ్యక్తి. కాని అధికారం లోకి వచ్చినప్పుడు సాధించాలని పెట్టుకున్న కొన్ని లక్ష్యాలను ఆయన సాధించలేక పోయారు. అందులో ముఖ్యమైనది జర్మనీ [illegible]కరణ. అది ఆయనకు సాధ్యం కాలేదు; అయితే ఆయన [illegible]దిన మహాకార్యం ఒకటి [illegible]ధానమైంది లేకపోలేదు. [illegible]నులో పశ్చిమజర్మనీకి [illegible]న్ని ఏర్పాటు చేయు [illegible] చరిత్రలో [illegible]జర్మనీ [illegible] ప్రపంచజర్మన్ జాతులు [illegible] చారిత్రక మైన [illegible] అని ఆయన [illegible]

వైమనస్యాన్ని గురించి తెలిసిన వారికి ఈకార్యం ఎంత ఘనమైనదో, యూరప్ చరిత్రలోనే గాక, ప్రపంచ చరిత్రలోకూడా ఎంత విచిత్ర పరిణామాలకు దారితీయ గల్గినదో అర్థం అవుతుంది.

డాక్టర్ అడినోవర్ ఇంత సాధించినా ఆయనలో ఒక్కలోపంవుంది. పరిస్థితులు తననుబట్టి తన విధానాలనుబట్టి ఏర్పడాలనేగాని, పరిస్థితులను బట్టి తన విధానాలు, తాను మారడం అనే పద్ధతి ఆయనకు లేదు. ఇప్పుడు ఆయన పదవిని విరమించవలసి వచ్చింది అంటే వయస్సు ఒక్కటేగాక ప్రపంచ పరిస్థితులు వేగంగా మారుతూ వుండడంకూడా కారణం; డాక్టర్ ఎర్హార్డ్ అధికారంలోకి రావడానికికూడా ఇదే కారణం అయింది. అంటే డాక్టర్ అడినోవర్ పట్టు విడుపు ఎరిగిన మనిషికాదు; ఎర్హార్డ్ అది ఎరిగిన వ్యక్తి. అందువల్లనే పశ్చిమ జర్మనీలోని ప్రజాస్వామ్య పక్షాలు ఆయనను నాయకుడుగావరించి అడినోవర్ చేత నాయకత్వం మార్చుకు ఒప్పించాయి. దేశంలో పరిస్థితుల ప్రాబల్యానికి ప్రపంచంలో ఏర్పడుతున్న కొత్తరకం పరిస్థితుల ఒత్తిడికి ఆయన, ఆయన వర్గం తలఒగ్గక తప్పింది కాదు. అందువల్ల ప్రపంచాన్ని రెండవ ప్రపంచయుద్ధం అనంతరంనుంచీ వేధిస్తున్న జర్మన్ సమస్య, బెర్లిన్ సమస్యలు కొంతవరకు పరిష్కారం కాగలమార్గం ఏర్పడవచ్చు అనుకోడానికి ఆస్కారం ఏర్పడుతున్నది. అయితే ఇదిఅంత తేలికవిషయం కాదు. ఎవరు ఎంతటి ఉదారులైనా ఏ జీవనసమస్యా తేలికగా పరిష్కారంకాదు. కాని ఆ పరిష్కారానికి అనువైన పరిస్థితులు ఏర్పడడానికి వీరు దోహదం చేయగలచ్చు. ఇప్పుడు అటువంటి పరిస్థితి ఏర్పడానికి కాలంకూడా అనుకూలంగా నేవుంది. డాక్టర్ ఎర్హార్డు తన అధికారాన్ని ఒక్క పశ్చిమజర్మనీ అభివృద్ధికే గాక జర్మనీ, గిరిసమస్యల పరిష్కారానికికూడ అనుకూలంగా వినియోగించి, ప్రపంచ చరిత్రలో చారిత్రక పురుషుడుగా ప్రశస్తికి రాగలరని ఆశిద్దాము.

బుద్ధుని కన్నీరు

సైగాన్ దేవాలయంలో విగ్రహం మాహాత్మ్యం

సైగాన్, అక్టోబర్ 15: సైగాన్‌లో ఫున్ టన్-సెన్ ఏరోడ్రోమ్ బుద్ధ విగ్రహం కళ్లవెంట నీరుపెట్టుకుంటు ఉండటం ఒకటి వ్యాప్తిలోకి వచ్చింది. ప్రజలు ఉమ్మడుతును దర్శించడానికి తండోపతండాలుగా వస్తుంటే, టీన్‌ఎడ్ పోలీసులు వారిని ఆ అద్భుతాన్ని దర్శించకుండా వెనక్కి నెడుతున్నారు.

ఈ విగ్రహం కంట నీరు పెట్టుకుంటూ వుంటే "ఉమ్మకుదేవారు" ఎంటెనిరును ఉపేక్షించేయడానికి ప్రయత్నించేసి విధులు లైనారని, విగ్రహం ఇంకా కంట నీరు పెట్టుకుంటూనే వున్నదని భక్తులైన జాతీయులంటున్నారు.

ఆ విగ్రహాన్ని చూడకుండా చేస్తున్నందు వల్ల జాతీయులు లేవ రం పడుతుంది రేపటికారని టీన్‌ఎం పోలీసులు ప్రచారం చేస్తున్నారు.

పశ్చిమ బెంగాల్‌లో ఆహార పరిస్థితి

రక్షణనిబంధనలక్రింద రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వు

కలకత్తా, అక్టోబరు 13 : 1963 ఆహారధాన్యాల (లాభం) కంట్రోలు ఉత్తర్వును దృష్టిలో ఉంచుకొని రక్షణ నిబంధనలక్రింద పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం కొత్త ఉత్తర్వు జారీ చేసింది.

దీని ప్రకారం ధాన్యపు టోకు వ్యాపారులు, చిల్లర వ్యాపారులు తమకోసం లాభాలు మొదలైనవి స్థిరపరుచుకోవడానికి వీలుకలదు.

ఆహారధాన్యాల ధరలను ప్రతి వర్తకుడు ప్రకటించవలెను. ఉత్తర్వును ఉల్లంఘించి వారిని అమ్మకాలు చేయుట అధికారం పోలీసులకు ఇవ్వబడింది.

కొందరి అధీనంలోనే సంపద కేంద్రీకరణ

మహాలనోబిస్‌సంఘం అభిప్రాయం : జీవనవ్యయప్రమాణం పెరిగినట్లు వెల్లడి

కలకత్తా, అక్టోబర్ 15 :

గత పదినంవత్సరాలలో సిరినంపదలు కొందరి అధీనంలోనే వుండి పోవడం పెరిగిపోతున్నదని మహాలనోబిస్ కమిటీ అభిప్రాయపడినట్లు తెలుస్తున్నది.

జాతీయాదాయం పంపిణీపై పరిశీలనలు జరిపే నిమిత్తం కలకత్తాలోని ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్ డైరక్టర్ ప్రొఫెసర్ పి. సి. మహాలనోబిస్ అధ్యక్షతను ఏర్పాటైన ఈ కమిటీ ప్రభుత్వానికి ఎప్పటు డైనా ఎప్పటు అందజేయనున్నదో ఇదమిద్ధంగా తెలియనప్పటికీ త్వరలోనే అది సిద్ధం కాగలదని విశ్వసనీయంగా తెలియవచ్చింది.

జాతీయాదాయం సమంగా పంచబడడం లేదనే అభిప్రాయాన్ని ఖండించడానికి గాని, ఖండించడానికిగాని లభించిన పత్రాధారం లభించలేదని మహాలనోబిస్ కమిటీ భావించిట్లు తెలుస్తున్నది. ఉన్నవారికీ, లేనివారికీ మధ్య వ్యత్యాసం పెరిగిపోతున్నదని, పేదవారి స్థితి దానురాను క్షీణిస్తున్నదనుకూడా యిచ్చిన వలువురు భావిస్తున్నారు. దీనికి బలం పెరుగుతున్నదికూడా.

జాతీయాదాయానికి సంబంధించిన లెక్కలు, ఇతర వివరాలు ఇప్పటికంటె మరింత క్రమబద్ధంగా తయారు చెయ్యాలని, మరింత విస్తృత ప్రాతిపదికపై వివరాలు సేకరించాలని, అప్పుడే విశ్వసనీయమైన, ప్రయోజనాత్మకమైన నిర్ణయాలుచెయ్య వీలవుతుందని కమిటీ అభిప్రాయపడింది.

భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన పిమ్మట ప్రజల జీవనవ్యయ ప్రమాణం పెరిగిందని కమిటీ గట్టిగా అభిప్రాయపడింది. ప్రభుత్వ సామాజికసహకారాన్నికి పెచ్చుగా ఖర్చు పెట్టడంవల్ల ఇది సాధ్యమైందికాని ప్రజలు తమ ముఖాలకు ఎక్కువ వ్యయపరచడంవల్ల సంభవించలేదనిగూడా నుడివడం చేసింది.

మహాలనోబిస్ కమిటీ ఇంకా క్రిందివిధంగా అభిప్రాయపడినట్లు తెలుస్తున్నది.

"పరిసరప్రజలు కొందరి హస్తగతమై వుండడం ఒక్క భారతదేశంలోనేగాక ఇంకా అనేక దేశాలలో పరిపాటి. అభివృద్ధి చెందుతున్న అన్ని దేశాలలోను, ముఖ్యంగా క్రమపద్ధతిని శీఘ్రాభివృద్ధి సాధిస్తున్న దేశాలలో ఇది తప్పదు."

సంపద కేంద్రీకరణ నివారణమార్గాలను కమిటీవారు ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది.

గుత్తదారీ విధానానికి, సంపదం కేంద్రీకరణకు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో దోహదమిచ్చే వైఖరులపై నిగా వేసి పుంచడానికి ప్రభుత్వం ఒకసంస్థను ఏర్పాటుచెయ్యాలని మహాలనోబిస్ కమిటీ అభిప్రాయపడుతున్నట్లు తెలుస్తున్నది.

ఇది ఇలావుండగా రిజర్వు బ్యాంకివారు ఆదాయం పంపిణీపై ఒక నివేదిక ప్రచురించారు. భారతదేశంలో పట్టణ ప్రాంతాలలో ఆదాయం పంపిణీలో వ్యత్యాసం అధికంగా వున్నట్లు అందులో పేర్కొన్నారు. ఆసమత్వాలు తరగడంపోయి పెరుగుతున్నవనికూడా అభిప్రాయపడ్డారు. గ్రామీణప్రాంతాలలో జాతీయాదాయం పంపిణీలో ఆభ్యుదయదేశాలకు, అంటగా అభివృద్ధిచెందని దేశాలకుమధ్య వ్యత్యాసం అంత హెచ్చుగాలేదట.

వల్లభజోస్యుల సుబ్బారావు

నాలుగేళ్ల క్రిందట గుంటూరు హిందూ కళాశాల విద్యార్థులు కొందరు "ఫ్లాష్" అనే వ్రాతపత్రికను నిర్వహించారు. ఆ పత్రికా సంపాదకుడు కొందరు అధ్యాపకులను కలుసుకొని వారివారి జీవిత ధ్యేయములను ప్రతిబింబించెడి సూక్తులను గాని, లేదా తమ కిష్టమైన మణిపూసల వంటి ప్రవచనములను తెలువలసినదిగా అర్థించాడు. ఆ సందర్భంలో ప్రిన్సిపాల్ వల్లభజోస్యుల సుబ్బారావుగారు వ్రాసిన ప్రవచనమిది: "Live, Die if necessery and Let live." (జీవించు, అవసరమయితే బలికమ్ము, ఇతరులను బ్రతుకనిమ్ము).

ఏదో మాటవరసకు వారి వాక్యమును వ్రాయలేదు. వారు తమ 59 ఏండ్ల జీవితంలో ప్రతి నిముసంలోనూ ఆచరించి చూపిన ఆదర్శమది. వారు జీవించినంత కాలము ఒకరికి కీడు తలపెట్టి ఎరుగరు; తనవల్ల ఒకరికి ప్రయోజనం జరిగే అవకాశం గనుక వస్తే, దాన్ని జారవిడిచి ఎరుగరు.

ఆయన అమృతహృదయములోనే గాక అమృతవాక్కులలో విద్యార్థులను ముంచెత్తేవారు. పేద విద్యార్థుల ఆకర్షణను చూచి కరిగిపోయేవారు. ప్రతి ఏటా పాలక వర్గంవారిచ్చే ఉపకారవేతనములు అలా ఉండగా, ప్రిన్సిపాలుగారు, వాత్సల్యంతో చేసే పేద విద్యార్థుల జీతపు మినహాయింపులే కొన్ని వందలదాకా ఉండేవి.

"ఏమండీ, ఫలానా కాలేజిలో నూటికి 60 మార్కులు వస్తేనే గాని చేర్చుకోమంటున్నారు. ఆ కాలేజిలో పన్నుక్లాసులు చాలా వస్తున్నాయి. మనం కూడ ఇంతకంటె తక్కువ మార్కులు వస్తే, చేర్చుకోమని ఒక పరిమితి పెడితే బాగుండునుగదా ? మనకు కూడ ఎక్కువ క్లాసులు ఎక్కువ ఫీసులు వస్తాయి," అని ఒక అధ్యాపకుడు ప్రశ్నించాడు.

అందుకు సుబ్బారావుగారు, "60 మార్కులు వచ్చిన వాడికి మీరూ నేనూ చెప్పేదేముంటుందండి ? వాడే చదువుతాడు, వాడే క్లాసు తెచ్చుకుంటాడు. 35 మార్కుల వాణ్ణి చేర్చుకొని వాణ్ణి ఫీసు చేయించి వాడికి క్లాసు తెప్పిస్తేనే మన ఘనత," అన్నారు నవ్వుతూ.

ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి. ఆంగ్ల, ఆంధ్ర, సంస్కృత సారస్వతాలలో వందల కొలది—వేలకొలది పద్యాలు శ్లోకాలు వారికి కంఠస్థం. ఒకనాడు "ఏమండీ, ఒక వాక్యంగాని ఒక పద్యంగాని గుర్తుండాలంటే మార్గమేమిటి ?" అని అడుగగా, "నీకు ఒక విషయంలో ఇష్టం కలిగినపుడు అది నీకు గుర్తుంటుంది," అని అన్నారు !

ఆయన క్లాసులో కూర్చుంటే విజ్ఞానమనెడి గనిలోకి వెళ్లి రత్నాలను ఏరుకున్నట్లుగా ఉంటుంది. వారు చేప్పేది ఇంగ్లీషు డ్రామా కానివ్వండి, పాయట్రీ కానివ్వండి, రాజకీయాల నుండి వేదాంతం వరకు, భగవద్గీత మొదలు వసుచరిత్ర వరకు ఆయన స్పృశించని విషయాలుండవు. అన్నట్లు, గత జులై మాసంలో కళాశాల తెరచినపుడు విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ "అన్నాదృవంతి భూతాని, వర్జన్యాదన్న సంభవ." అనే భగవద్గీతలోని శ్లోకమును చెప్పి—సకల ప్రాణులు అన్నమునుండి, అన్నము మేఘమునుండి, మేఘము యజ్ఞమునుండి, యజ్ఞము కర్మలనుండి, కర్మలు వేదముల నుండి, వేదము అక్షర రూపమగు బ్రహ్మము నుండియు కలుగుచున్నది. కనుక అట్టి శాశ్వతమైన అక్షర రూపమగు విద్యను మీరు పొందుచున్నారని శ్రీ సుబ్బారావు గారు విద్యార్థుల కుద్బోధించారు.

ఆయన మనస్సులో ఉన్న సత్యమైన విషయాన్ని సంకోచించకుండా ముఖాన అనేస్తారు. రెండేళ్ల క్రిందట వారు అమెరికా రాయబార కార్యాలయం వారి ఆహ్వానం మీద అమెరికా సంయుక్త రాష్ట్రములను పర్యటించారు. ఆదేశంలో ఒకరిలో ఆయనకు ఈ విధంగా సంభాషణ జరిగింది :

"మీరు హిందూమతం ఎలాంటిదో చెపుతారా ?"

"రెండు మాటల్లో హిందూమతాన్ని వర్ణించవచ్చు. త్యాగము, క్షమ (Give anb for give)—ఇదే హిందూమతం"

"అయితే పాశ్చాత్య విధానాలను గూడా వర్ణిస్తారా ?"

"రెండేరెండు మాటల్లో చెప్పాలంటే, పొందడం, మరచిపోవడం (Get and forget)—ఇదే పాశ్చాత్య విధానం."

వీరి మాటలకు వాళ్లు చాలాకలవరం చెందారట. పాశ్చాత్య దేశీయులనేకులు ప్రపంచంలో చేసిన దదేగదా అన్నారు సుబ్బారావుగారు ! ఎంత ధైర్యంగా విమర్శ చేసేవారో చూడండి !

ఆయనకు విద్యార్థులమీద అమిత వాత్సల్యం. "నాకున్న ఒకే ఒక సంపద నా పాత విద్యార్థులకు నామీద గల ప్రేమయే" అనేవారాయన.

పోయేవాటికి వెంటరాదుగా పూచిక పుల్లయినా అనే మాట వారి విషయంలో గుర్తుకు వచ్చింది. భార్యా బిడ్డలకు, బంధుమిత్రులకు దూరంగా కాజీపేట వద్ద గ్రాండ్‌ట్రంకులో ప్రయాణిస్తూ ఉండగా గుండెలగి హఠాన్మరణము పొందినారు. కాని వారి వెంట ప్రయాణీకులలోను, రైలు అధికారులలోను, హిందూ కళాశాల పాత విద్యార్థులే ముగ్గురున్నారు. వారే గుంటూరుకు వర్తమానం పంపారు. వారికి గల సంపద వారి పాత విద్యార్థులకు తమ మీద గల ప్రేమయే నన్నమాట ఎంత యథార్థము :

ఆయన భార్యను, నలుగురు కుమారులను, ఇరువురు కుమార్తెలను, విడిచి పోయారు. వారి జ్యేష్ఠకుమారుడు శ్రీ వి. భాస్కర్ ఎం. ఏ., గుంటూరులోని అమెరికన్ కల్చరల్ సెంటర్‌లో ఉద్యోగిగా నున్నారు. సుబ్బారావుగారు లేకుండా గుంటూరులో ఏ సాంస్కృతిక కార్య కలాపము లేదంటే అతిశయోక్తి కాదు. ఒక స్థానిక న్యాయవాది అన్నట్లు "వారి మరణంతో గుంటూరు ఒక ఆభరణాన్ని కోల్పోయింది"

ఆయన మరణించిన నాడు కుంభవోతగా గుంటూరులో వర్షం కురిసింది. శ్రీ అమరేంద్ర అన్నట్లు "ఆ నాడు 1800 మంది విద్యార్థులు, 100 మంది అధ్యాపకులతోపాటు మబ్బులు, ప్రకృతి గూడ ఘోరున ఏడ్చాయి." గుంటూరు హిందూ కళాశాల ఆయన అస్తమించడంతో చంద్రుడు లేని రాత్రివలె అయినది !

— మన్నవ గిరిధరరావు.

కేంద్ర మంత్రివర్గంలో చాగ్లాకు స్థానం?

కైరాన్ వ్యవహారంలో నెహ్రూ తీర్పు

22 లోగా ప్రకటన: ప్రధాని హామీ

న్యూఢిల్లీ, అక్టోబర్ 16 : శ్రీ ఎం. సి. చాగ్లా నిన్న బొంబాయి నుంచి ఇక్కడకు వచ్చి శ్రీ నెహ్రూతో మంతనాలు జరిపారు. బ్రిటన్‌లో తాను హైకమిషనర్‌గా ఉన్నకాలంలో నిర్వహించిన పనులనుగూర్చి ఆయన శ్రీ నెహ్రూకు ఈ సందర్భంలో నివేదించుకున్నట్లు చెప్పబడుతున్నా, లాబీ వర్గాలవారుమాత్రం శ్రీ చాగ్లాకు త్వరలో కేంద్ర మంత్రివర్గంలో స్థానం లభించవచ్చునని అంటున్నారు.

న్యూఢిల్లీ, అక్టోబరు 15 : పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ ప్రఫుల్లసేన్ కైరాన్ వ్యవహారంలో అమరీందర్‌ను శ్రీ నెహ్రూకొద్దిరోజుల్లో ప్రకటించగలరని, ఆయన కోల్‌కతా బాబు వ్యవహారాలనుగురించి చర్చించిన ఒక జర్నలిస్టులు నేడు వెల్లడిచేశారు.

ఈ జర్నలిస్టులకు శ్రీ నెహ్రూ వేరువేరుగా దర్శనం ఇచ్చారు. ఈ వ్యవహారం సమస్యగా తాను పరిశీలన చేస్తున్నానని, సంబాలు సమస్యపై ఏర్పడ్డ అస్థిమితస్థితి త్వరలోనే తొలగిపోతుందని ఆయన తమకు హామీ ఇచ్చినట్లు ఈ జర్నలిస్టులు తర్వాత వెల్లడిచేశారు.

శ్రీ నెహ్రూ అక్టోబరు 22న భారత ప్రజలకు నుదర్శించడానికి బయలుదేరుతున్నారు. అక్కడికి బయలుదేరేలోగా కైరాన్ వ్యవహారంలో తమ తీర్పును ప్రకటించగలమని శ్రీ నెహ్రూ ఈ జర్నలిస్టులతో అన్నారట.

సామ్యవాద పథంలో ఆల్జీరియా

శ్రీ

బయాన్ రాటియూ

[ఎఫ్. ఎన్. ఎన్.]

ఆల్జీరియాలో బెన్‌బెల్లా ఇటీవల నూతన రాజ్యాంగ చట్టం ప్రవేశపెట్టారు. స్వయంగా తామే అధ్యక్షులుగా ఎన్నికయినారు. ఆదివారం నుకోల్లో జరుగుచుమాదిరిగా వెనకబడిన ఆల్జీరియాలో ఏకపక్షప్రభుత్వ స్థాపన కుపక్రమించారు.

దీనిలో అటువంటి పక్షప్రభుత్వాలకుండే లక్షణాలన్నీ ఉన్నాయి. కొత్తరాజ్యాంగచట్టం సెప్టెంబరు 8 వ తేదీనించి అమలులోకి వచ్చింది. దీనినిబట్టి ఒకేపక్షంలోనించి ఎన్నుకోబడిన ప్రతినిధులకు అధికారం చేపట్టే అర్హత కలుగుతుంది. అధ్యక్షుడేగే ఎఫ్. ఎ. ఎన్; అధ్యక్షస్థానానికి బెన్‌బెల్లా ఒక్కరే అభ్యర్థి. ఆయన అత్యధికసంఖ్యాకుల ఓట్లతో ఎన్నికయినారు. దీనినిబట్టి ప్రతిపక్షాలన్నిటిని పూర్తిగా అణిచివేసినట్టు విస్పష్టమే. అతరవాత 'లాదాసెస్ ఆల్జీరి' అన్న బహుళ ప్రచారంగల స్వతంత్ర దినపత్రికనుకూడా అణచివేశారు. దానిలో అధికారపక్షానికి వార్తాపత్రికలన్నిటిమీద సర్వాధికారం హస్తగతమయింది. అటుపిమ్మట ఆల్జీరియా ఏకైకనాయకుడు బెన్‌బెల్లా 'సోషలిస్టు ఆల్జీరియా' ప్రభుత్వ లక్ష్యమని ప్రకటించారు. దీనితో ఇంతకుమును పెద్దడూలేని పారిశ్రామిక జాతీయకరణము ప్రభుత్వం భూమి స్వాధీనం చేసుకోవడము అన్న కార్యక్రమాలు అమలులోకి వచ్చాయి.

ఆల్జీరియా అధ్యక్షులు ఇటీవల తమప్రసంగంలో ప్రధాన పరిశ్రమలన్నిటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోగలదని ప్రకటించారు. దీనినిబట్టి ఫ్రెంచివారి ఆధీనంలోవున్న వ్యవసాయక్షేత్రాలన్నీ ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుంది. ఈ ప్రకటనవల్ల దేశంలోఉన్న దాదాపుతోటలు, పొరిండ మొదలయిన పథకములతోటలు పూర్తిగా ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుంది. ఆల్జీరియాలో వ్యవసాయం ఎక్కువగా వీటిమీదనే ఆధారపడిఉన్నది.

ఈ ఏకపక్ష ప్రభుత్వము బెన్‌బెల్లా ఏకైక వ్యక్తి అధికారము ఇంతకుమునుపే అమలులో ఉన్నాయి. అయితే ఈ మాతన ప్రకటనతో ఆల్జీరియాలో సాంఘిక విప్లవం బాగా అమలులోకి వచ్చినదన్న మాట. ఆల్జీరియా అధ్యక్షుడు భువ్రదు బలవంతంగా అర్థిక సంస్కరణలు అమలులోపెట్టాలని గట్టిగా నిశ్చయించుకుని అకస్మాత్తుగా తప్పితగతివి పురోగమిస్తున్నారు. దీనివల్ల యుద్ధకాలంలో ఏర్పడిన అత్యవసరపరిస్థితి ఫ్రెంచి అధికారులు వెళ్లిన తరవాత ఆల్జీరియా అధికారులు చేసిన పొరబాట్లు బాగా చక్కబడగలవని ఆయన భావిస్తున్నారు.

బెన్‌బెల్లా తీవ్ర సామ్యవాద దేశాలనించి కొన్ని విధానాలు ఎరువు తెచ్చుకుని 1964 లో సామ్యవాదపురోగతికి అవసరమయిన కొన్ని ముఖ్యమయిన మార్పులు చేయగలమని ప్రకటించారు.

ఈయన తమ సహచరులయిన ఫర్‌హాత్ అబ్బాస్, ఏత్ అహమ్మద్, బెల్ కసిమ్‌ల్రమే మొదలయినవారిని ప్రభుత్వంలోనించి తొలగించి వేసి పూర్తిగా అధికారం చేజిక్కించుకొన్నారు. ఇవి ఆల్జీరియా స్వతంత్ర ప్రతిపత్తిని సంపాదించుకొన్న తేదీ 1963 జూలై 10 నించి ఏర్పడిన పరిణామం. అప్పటినించి అయన మరింత తీవ్రవాదిగా మారిపోయారు. ఇంతే కాదు. ఫ్రెంచివారియెడలకూడా ఆ బెన్‌బెల్లా మితవాదివైఖరి మానివేశారు.

గత సంవత్సరం అయన ఆల్జీరియాలో స్థిరపడిన ఫ్రెంచివారియెడల ప్రైవేట్ వ్యాపారరంగద్వారా మితవాద వైఖరి అవలంబిస్తున్నట్టు ప్రకటించారు. ఈ క్రొత్త ప్రకటనలో అన్నునితమయినమాటలన్నిపూర్తిగా తొలగించివేశారు. ఆల్జీరియాలో ఫ్రెంచివారు ఆదేశపు స్వాతంత్ర్యపు ఒడంబడికలో జరిగిన ఎన్నికలు బహిష్కరించారు. దీనివల్ల అత్యధిక సంఖ్యాకులయిన అరబ్బుమధ్య బెర్బరులమధ్య మనస్సులందు తీవ్ర వైషమ్యాలు పెరిగగలవనడానికిది ఒక తార్కాణంగా కనిపిస్తున్నది.

ఇటీవల దీనికింకొక సూచనకూడా కనిపిస్తుంది. ఈమధ్యలో ఆల్జీరియా రక్షణమంత్రి బూమిడియన్ కారుమీద ఒకదాడి జరిగింది. సైన్యాధికారం అంతా ఈయన గుప్పిట్లో ఉంది. అదీగాక ఈయన ఆల్జీరియాలో బెన్‌బెల్లా తరవాత రెండవ పెట్టవలసినవారు. ముఖ్యవ్యక్తి.

పక్కనే ఉన్న భవనంలో తలదాచుకోవడం వల్ల ఈ ప్రముఖవ్యక్తి ప్రాణాపాయం తప్పించుకున్నారు.

సామాన్యంగా అందరు అనుకున్నట్టు కాక బెన్‌బెల్లా (రహస్య) ప్రతిపక్షవర్గానికి గట్టి బలమున్నది. కాని దానికి పెద్దగా సవాలుచేసేదాకా తగినంత సంఘీభావంకాని లేదు. డిగాల్ ఆల్జీరియా ప్రభుత్వాన్ని బలపరిచినంతకాలము, ఎటువంటి ప్రత్యర్థిపక్షములూ దాన్ని పడగొట్టలేదు. కాని కబాయిలీ పర్వతప్రాంతాలలో పరిస్థితి వెంటనే చక్కబెట్టకపోతే బెర్బరులవల్ల క్రమక్రమంగా పెద్ద బెడద ఏర్పడవచ్చును. బెర్బరుల తీవ్రవక్షనాయకుడు ఏత్ అహమ్మద్, ఆ ప్రాంతాన్ని తమ అదుపులో పెట్టుకున్నాడని ఇటీవల జరిగిన ఎన్నికలు బహిష్కారంవల్ల స్పష్టపడింది.

ఆల్జీరియా విప్లవం తీవ్రవక్షతులు అనుసరించడంలో కమ్యూనిస్టు చీనతరహాలు పాటిస్తారేమో అని పరిశీలకులు ఊహించగానే ఆలు పరిణామాలు చేస్తున్నారు. ఆల్జీరియాలో కమ్యూనిస్టు పార్టీ నిషేధించారు. కాని పెద్ద పదవులలో చాలామంది కమ్యూనిస్టులు కానవస్తున్నారు. ప్రస్తుతం ప్రభుత్వ పర్యవేక్షణలేకుండా నడుస్తున్న పత్రికలు కమ్యూనిస్టులకు సంబంధించినవే. ఆ పైన 10 కోట్లడాలర్ల సహాయానికి ఆల్జీరియా రష్యా తో ఇటీవల ఒక ఒడంబడిక కుదుర్చుకొన్నది.

ముందుముందు ఈ వ్యవహారాలు ఏలాగ పరిణమించినా ప్రస్తుతం వీటి కంతగా ప్రాముఖ్యం కనిపించడంలేదు. వీటినిబట్టి బెన్‌బెల్లా ప్రస్తుతానికి కమ్యూనిస్టులను తమ స్వంత ప్రయోజనాలకు ఉపయోగించుకుంటున్నారని స్పష్టపడుతున్నది. అవసరమైన్నే అయన వారినొక్కసారిగా కమ్యూనిస్టులను ఏకీ వేయగలరు.

ఆల్జీరియాలో ఏకపక్షప్రభుత్వం అవిశ్వాస ప్రస్తావనలన్నీటిని కనుగుణంగానే ఉన్నది. ఆ దేశం అర్థికపరిస్థితి బాగా గందరగోళంలో పడింది. వాణిజ్యవర్గాలలో ప్రభుత్వంమీద నమ్మకం దెబ్బతిన్నది. పెట్టుబడులు మొదలయిన వాణిజ్యవ్యవహారాలు స్తంభించిపోయాయి. ఇటువంటి తీవ్ర సమస్య రెడుర్కొంటున్న అరణంలో బెన్‌బెల్లా అధికారం అంతా వినియోగించి గట్టిగా వ్యవహరించాలని నిశ్చయించుకున్నారు. ఆ ధోరణి వానాటికి బాగా స్పష్టపడుతున్నది.

చరిత్రలో ఆల్జీరియా ఒక కొత్త అధ్యాయం ప్రారంభించింది. అయితే బెన్‌బెల్లా ప్రత్యర్థివర్గాలను అణిచివేసినంతటి గట్టి చాకచక్యంతో జాతీయ పునర్నిర్మాణసమస్యకూడా పరిష్కరించాగలరో లేదో పరిశీలించవలసి ఉన్నది.

లేఖలు

ఆంధ్ర క్రీడాకారుల అగచాట్లు

ఆర్యా,

ఇతర రాష్ట్రాలతో సమానముగా ఆంధ్రలో క్రీడలు అభివృద్ధి చెందకపోవటకు అనేక కారణములు గలవు. ఇతర పోట్ల పారితోషికములు, ప్రభుత్వ రంగములు పోటీపడి ప్రఖ్యాత క్రీడాకారులను లేనుకొని వారియొక్క క్రీడాభివృద్ధిలో తోడ్పడుచున్నారు. మన ఆంధ్రదేశములో అటువంటి సదుపాయములు లేవు. ప్రభుత్వ రంగములోనే కూడా ఒక్క పోస్టు డిపార్టుమెంట్ తప్ప మిగతా రంగములు ఏమియు క్రీడలయందు ఆశక్తి చూపుటలేదు. పోస్టు డిపార్ట్‌మెంట్ కొంతమంది ఖ్యాతి గడించిన క్రీడాకారులను వారియొక్క ఎద్యార్హతలను బట్టి వారికి తగు ఉద్యోగము లిచ్చి వారి క్రీడాభివృద్ధికి పలువిధములు తోడ్పడుచున్నారు. అందుకో ఉదాహరణకు శ్రీ ఎస్. నాగభూషణం, ఎం. ఇ. కాశి, సుబ్బారెడ్డి, మరియు శ్రీ బాలరాజ్ మొదలగువారు పోస్టు డిపార్టుమెంటుకు ఇటు ఆంధ్రరాష్ట్రానికి ఖ్యాతి సముపార్జించుచున్నా రసుటకు సందేహము లేదు.

మిగతా డిపార్టుమెంటులలో స్వైవిధముగా ప్రోత్సహించుట లేదనుటకు ఉదాహరణముగా ఆర్. టి. సి. మొదలైనవి కలవు. 1960లో తన సదుపాయ ఏట పురుషులకు చెందిన 20 కిలోమీటర్ల నడకపోటీలో పాల్గొని 1963 అల్వాబాదులో జరిగిన జాతీయ పోటీలో ఇండియా నెం. 2 గా ఖ్యాతి గడించిన ఆంధ్ర ప్రతినిధి శ్రీ అబ్దుల్ అజీమ్‌కు ఆర్. టి. సి లో అతని విద్యార్హతలనుబట్టి తగు ఉద్యోగము ఇవ్వమని ఆర్. టి. సి. చైర్మన్ ఆదేశించగా

అభివృద్ధి కృషిలో మండలుల బాధ్యతలు

నందా వివరణ: తృతీయప్రణాళికాకాలంలో పని బాగా జరగలేదని కించ

చండీఘర్, అక్టోబర్ 14:

ప్రణాళికావిధానాలను, కార్యక్రమాలను అమలుజరపడంలో ప్రాంతీయమండలుల బాధ్యత గురుతరమైనదని దేశీయాంగ మంత్రి శ్రీ నందా నేడు ఉత్తరప్రాంతీయమండలి 7-వ సమావేశంలో మాట్లాడుతూ అన్నారు.

"దేశం త్వరితగతిని అభివృద్ధి చెందడానికి అర్థికము, సామాజికము అయిన కార్యక్రమాలు బహుళమైనవి వున్నాయి. వాటిని త్వరితంగా అమలుజరుపుకోవలసివుంది. ఇది జరగడానికి ఒకరి అభిప్రాయాలను ఒకరు తెలుసుకుంటూ, ఒకరి అనుభవాన్ని ఒకరు పరస్పరం సమీక్షించుకుంటూ వుండాలి" అన్నారు.

ఆయా ప్రాంతాలలో జరగవలసిన అభివృద్ధిని గురించి శ్రద్ధవహించడంవల్లను, జాతీయ అభివృద్ధిమండలి చేస్తున్న కృషికి దోహదం చేస్తూ లగు సహాయాన్ని సమకూరుస్తూ వున్నందువల్లను, ఈ ప్రాంతీయమండలులు దేశంయొక్క సర్వతోముఖాభివృద్ధికి ఎంతో దోహదమౌతున్నవి చేకూర్చగలవని ఆయన విశదంచేశారు.

"ప్రస్తుతం మనం దేశంలో పరిపాలనావ్యవస్థను సౌష్టవపరచుకోవలసివుంది. పరిపాలనా పద్ధతులను, విధానాలనుగూడా సుష్ఠుచేసుకోవలసి వుంది. ఇట్లా ప్రణాళిక కార్యక్రమాలలో ప్రజల ఆసక్తి పెంచడం. ఆ కార్యక్రమాలలో ప్రజలు అధికంగా పాల్గొంటూ, అభివృద్ధి కార్యకలాపాల నిర్వహణలో సహకరించేట్లు చెయ్యడం మొదలైన కార్యాలను గూడా సాధించవలసి వుంది. ఇందులో మనం సాధించే విజయం, ప్రణాళికలను సుష్ఠుగా అమలు జరపగల్గడం మీద, అమలు జరిపి ప్రజలలో సంతృప్తికల్గేట్లు చేయడంమీద ఆధారపడి వుండి ఆని శ్రీనందా అన్నారు.

తృతీయ ప్రణాళిక కాలంలో సాధించిన అభివృద్ధిని గూర్చి ఈమధ్యసమీక్ష జరిగిందని అందువల్ల ఈ అభివృద్ధి అనుకున్నంతగా జరగలేదని తేలిందని. ఈ విషయాలను అన్నిటిని గూర్చి జాతీయ అభివృద్ధి మండలి చర్చిస్తుందని శ్రీనందా చెప్పారు. తృతీయ ప్రణాళిక కాలంలో దేశం అభివృద్ధివైపు అందులోని కార్యక్రమాల ప్రభావం చెప్పుకోతగినట్టు లేదని, ఈ విషయం రాష్ట్రాలు దృష్టికి తీసుకురాబడిందని ఆయన విశదం చేశారు.

వ్యవసాయోత్పత్తిని అధికం చేయవలసిన అవసరాన్ని గూర్చి గూడా ఆయన ఈ సందర్భంలో వివరించారు.

దక్షిణాఫ్రికా ఆయుధోత్పత్తి

నాలుగేళ్లలో 70 శాతం వృద్ధి: రక్షణవ్యయం పెరుగుల

డర్బన్, అక్టోబరు 15: దక్షిణాఫ్రికా తయారుచేసే ఆయుధసామగ్రి తదితర ప్రేలుడు పదార్థాల ఉత్పత్తి గత నాలుగు సంవత్సరాలలోను 70 శాతం హెచ్చిందని రక్షణమంత్రి శ్రీ జె. పాక్ వెల్లడించారు.

ఆయుధాలు మందుగుండు సామానుల తయారీకాలు నిరుటికంటె మూడురెట్లు పెరిగాయని వాణిజ్య మండలుల సంఘంలో ప్రసంగిస్తూ శ్రీ పాక్ పేర్కొన్నారు. గత కొద్ది సంవత్సరాలుగా వెచ్చిస్తున్న రక్షణ ఖర్చులు దేశంయొక్క వాణిజ్య పరిశ్రమలను బాగా పెంపొందించాయని ఆయన తెలిపారు.

రక్షణ కార్యక్రమాలు గూడా మొత్తం మీద దేశానికి పరోక్షలాభాలను కూర్చాయన్నారు.

సమావేశం వాయిదా

సంజీవయ్య సలహా: ఎన్నికల అధికారి ప్రకటన

తిరువనంతపురం, అక్టోబర్ 15: ఈనెల 27 న ఎర్నాకులంలోజరగవలసిన కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ సంఘ సమావేశం వాయిదాపడినట్లు ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల అధికారి హరిహర కాంభోజ నేటి ఉదయం ప్రకటించారు.

అధ్యక్షుణ్ణి ఎన్నుకోవటానికి ఏర్పాటు అయిన ఈ సమావేశం కాంగ్రెసు అధ్యక్షుడు సంజీవయ్య సలహాపై వాయిదా వేయబడినట్లు ఆయన చెప్పారు.

సమావేశానికి మళ్ళీ తేదీ ఇంకా నిర్ణయం కాలేదని, జైపూర్‌లో ఎ. ఐ. సి. సి. సమావేశం తర్వాతనే అది సాధ్యమనికూడా ఆయన అన్నారు.

ప్రదేశ్ కాంగ్రెస్ వ్యవహారాల పరిశీలనకు శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి, శ్రీ కామరాజ్ 26 వ తేదీన రానున్నారనీ, వారికర్తవ్యానే సమావేశాన్ని వాయిదా వేయవలసిందిగా శ్రీ సంజీవయ్య సలహాఇచ్చారనీ, వారు ఉభయులూ 27, 28 తేదీలలో ఇక్కడ వుంటారనికూడా శ్రీ కాంభోజ చెప్పారు.

"మనీ సర్క్యులేషన్స్" కార్యాలయం సోదా

ఐ. పి. సి. క్రింద కేసులు నమోదు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 14: 'దివి మనీ సర్క్యులేషన్, వుంటున్న రెండంతస్థుల మేడను శనివారంనాడు ఆసిస్టెంటు కమిషనర్ శ్రీ ఆర్. వి. సుబ్బారావు నాయకత్వమున డిటెక్టివులు సోదాచేయడంతో చిక్కడపల్లిలో అలజడి కలిగించింది.

ఏక కాలంలో పోలీసులు చిలకలగూడాలోని 'మనీ సర్క్యులేషన్స్' బ్రాంచిని కూడా సోదాచేశారు.

ఐ. పి. సి. 420, 120 (బి) క్రింద పోలీసులు కేసు నమోదుచేశారు. చిక్కడపల్లిలో సోదా జరుగుతుంటలు జరిగింది. అనేకపత్రాలను కాగితాలను గోనెసంచీలోనింపి తీసుకొని వెళ్లిట్లు రు 3 వేల నగదును కూడా స్వాధీనము చేసుకున్నట్లు తెలుస్తున్నది.

ఈ వ్యాపారము మొదట చిలకలగూడాలో ప్రారంభమైంది. కాంప్రేమేణా చిక్కడపల్లిలో ప్రధాన కార్యాలయం ఏర్పడింది. కేంద్ర కార్యాలయంలో వందమంది రెండు ఒట్లుగా రాత్రి 11 గంటలవరకు పనిచేస్తూ వుంటారు.

కాంగోపై పోర్చుగల్ విపరీత వైఖరి

దురాక్రమణ సిద్ధం: అదాలా ఆరోపణ

ఐక్యరాజ్యసమితి, అక్టోబర్ 14: కాంగోపై దురాక్రమణ జరపాలని పోర్చుగల్ లోవిస్తున్నదని, కాంగోది ముఖ్యద్వారాన్ని బంద్ చేసేందుకు అక్కడ నౌకాదళాన్ని పోర్చుగలదని దెబ్బకొస్తున్నదని కాంగో ప్రధాని శ్రీ అదాలా నిన్నటిరోజున బహిరంగపరచారు.

పోర్చుగీసు అధికారులు ఈ సభకాన్ని చాలా కాలంక్రిందటనే నిర్మాణం చేసుకున్నారని, దానిని ఇప్పుడు అమలుజరుపుతున్నారని శ్రీ అదాలా ఆరోపించారు. ప్రకటనలో పేర్కొన్నారు.

"ఈ పథకం అమలుజరిగితే మా ప్రాంతాలు కూడా నశిస్తున్న ఒక్కటిగా మారుతుంది" అని ఆయన అన్నారు.



ఇటలీలోని పీవా ఆనకట్ట పగిలినందున సంభవించిన ప్రమాదంలో నామరూపాలులేకుండా నీటిపాలు అయిన లాంగ్‌రోనీ గ్రామం. ప్రాణాలతో మిగిలిన కొందరు గ్రామీణులు వరదనీరు తీసినతర్వాత తమ గృహప్రాంతాలను విచారంతో వెదుకుతున్న దృశ్యం. —యు. పి. ఐ.]

అణ్వస్త్ర పరీక్షలు

సమితి రాజకీయసంఘంలో 8 రాజ్యాల తీర్మానం

ఐక్యరాజ్యసమితి, అక్టోబరు 15: అణ్వస్త్ర పరీక్షల పూర్తినిషేధాన్ని కోరుతూ జనీవా నిరాయుధీకరణ మహాసభలో పాల్గొన్న 8 తటస్థరాజ్యాలు నేడు ఒక తీర్మానాన్ని సమితి రాజకీయ సంఘంలో ప్రతిపాదించాయి.

మాస్కో సంధిని మెచ్చుకుంటూ, అణ్వస్త్ర పరీక్షలను పూర్తిగా నిషేధించడం విషయమై జనీవా నిరాయుధీకరణసంఘము, అణ్వస్త్ర రాజ్యాలు సమాలోచనలు ప్రారంభించాలని ఈ తీర్మానం కోరుతున్నది.

ఈ తీర్మానాన్ని రాజకీయ సంఘంలోభారత దేశం, బర్మా, అరబ్ రిపబ్లిక్, సైప్రస్, ఇథియోపియా, మెక్సికోలు కలిసి ప్రవేశపెట్టాయి.

శ్రీమతి అల్లూరి అన్నపూర్ణమ్మ

న్యూఢిల్లీ, అక్టోబర్ 14: శ్రీమతి అల్లూరి అన్నపూర్ణమ్మను ఆంధ్రప్రదేశ్ శాసనపరిషత్తుకు జరిగే ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా కాంగ్రెస్ కేంద్ర పార్లమెంటరీ బోర్డు నిర్ణయించింది.

ఏలూరులో లెవెల్ క్రాసింగ్ వద్ద వంతెన నిర్మాణం

ఏప్రిల్‌లో ప్రారంభం: మంత్రి శ్రీ మీర్ అహమ్మద్ ఆలీఖాన్ ప్రకటన

ఏలూరు, అక్టోబరు 15: ఏలూరులోని శనివారపేట లెవెల్ క్రాసింగ్ గేటువద్ద (ఓవర్ బ్రిడ్జి) వంతెన నిర్మాణపు పనిని వచ్చే ఏప్రిల్ మాసంలో ప్రభుత్వం చేపట్టగలదని రాష్ట్ర రహదార్ల మంత్రి శ్రీ మీర్ అహమ్మద్ ఆలీఖాన్ చెప్పారు.

గత శనివారం పురపాలక సంఘవారు జరిపిన పౌరసన్మానానికి సమాధానమిస్తూ ఈవంతెన నిర్మాణానికయ్యే ఖర్చులో సగము, అనగా రు 5 లక్షలు భరించేందుకు పురపాలక సంఘంవారు అంగీకరించినందుకు మంత్రి తమ సంతోషాన్ని వెల్లడించారు.

ఏలూరు, కైకలూరు తాలూకాలను కలిపే రోడ్డులో పెద ఎడ్లగాడి, చిన్నఎడ్లగాడి అనే ప్రదేశాలలో వంతెనలు నిర్మించవలసిన ఆవశ్యకతను గురించి శ్రీ ఏ. వజ్రేశ్వరరావు (ఎం.ఎల్.ఎ.) మంత్రికి విజ్ఞప్తి చేశారు.

పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ నరహరి శెట్టి సూర్యనారాయణ మంత్రికి సన్మాన పత్రాన్ని సమర్పించారు. మున్సిపల్ కమిషనర్ శ్రీ ప్రేమ్‌చంద్ వందన సమర్పణ చేశారు. (స్వ. వి.)

చైనారష్యాలమధ్య రైల్వే రవాణా

ఒప్పందం కుదిరినట్లు పెకింగ్ ప్రకటన

హాంకాంగ్, అక్టోబరు 14: చైనారష్యాల మధ్య ఉభయదేశాలుగుండా పోయే రైలు మార్గాలపై రవాణాసంబంధించి ఒక ఒప్పందానికి రాగల్గాయని చైనా వార్తాసంస్థ ప్రకటించింది.

చైనారష్యా సరిహద్దులపైన్నే రవాణా జరగవలసివుంటే మొత్తం లావాదేవీలు జరిగేటట్లు, అందులో ఈ ఒప్పందం కుదిరిందని ఈ ప్రకటన తెలియచేస్తున్నది.

ప్రణాళికావిజయానికి మార్గం

ప్రజలకు ప్రవేదీ సూచన

(స్వకీయ విలేఖరి)

వారణాసి, అక్టోబరు 5:—ప్రతి ఒక్క వ్యక్తి న్యాయంగా తమకు చెందినదే తీసుకొని, అదానిలోనుండి ఏదో కొంత సమాజానికి యిచ్చినప్పుడే ఈ దేశంలో ప్రణాళికలు విజయవంతం కాగలవు. సమాజ నిర్మాణాని కిదే మార్గము. అని ప్రణాళికా సంఘం సభ్యుడు శ్రీ సి. ఎం. ప్రవేది ఇటీవల యిక్కడ చెప్పారు.

స్థానిక రాజేంద్రయ్యన్ సభలో మాట్లాడుతూ శ్రీ ప్రవేది ఇంకా యిలా అన్నారు: ప్రణాళికావ్యవస్థలో ప్రణాళికా రచన చాలా చిక్కైనది. ఇందులో అర్థికాభివృద్ధియే గాకుండా మానవాభివృద్ధికూడా ఇమిడి వున్నది. మానవులు మార్పును ప్రతిఘటించడం సహజం. సమాజ అర్థికాభివృద్ధికి ప్రజల దృక్పథం, వైఖరి అనుకూలంగా లేనప్పుడు సాంఘిక మార్పును తేవాలి. అర్థికాభివృద్ధికి సాంఘిక మార్పు ముఖ్యము ఆధునిక పరిస్థితులకు అగిణట్టుగా సాంఘిక సంస్థలు మారాలి. ప్రణాళికలో ఒక్క అర్థిక లక్ష్యమే చాలదు. అర్థికమైన ప్రణాళిక ఎంత ముఖ్యమో కుటుంబ నియంత్రణ కూడా అంత ముఖ్యము. సామాన్య వ్యక్తియొక్క జీవన ప్రమాణాన్ని పెంచడమే ప్రణాళికా లక్ష్యము. అర్థికశక్తి ని సమంగా పంపిణీ చేయడంద్వారా, ప్రతివాడికీ వారి శక్తి స్తోమతలనుబట్టి సమానంగా అభివృద్ధి అవకాశాలను ఇవ్వడం ద్వారా ప్రణాళికా లక్ష్యాన్ని సాధించవలసి వున్నది."

వాషింగ్టన్, అక్టోబర్ 15: సోవియట్ రష్యా కమ్యూనిస్టు కూటమి బడుగుదేశాలకు 300 కోట్ల డాలర్లు పైచిలుకు మేరకు సైనిక సహాయం చేసినట్లు అమెరికా రక్షణ శాఖవారు చెప్పడంలేదు. అయితే ఇది ఎంత వరకు జరిగిందో వారు చెప్పలేదు. ఇందులో చాలాభాగం ఉనికిలోనూ, అక్కువ ధరలకూ ఇవ్వబడిందట.

ఆల్జీరియా, మొరాకో సరిహద్దు సంఘర్షణ

సంప్రతింపులకు ఉభయుల సంసిద్ధత

ఆక్రోస్, అక్టోబరు 15: ఆల్జీరియా-మొరాకో సరిహద్దుసమస్యను ముఖాముఖి చర్చించుకొనటానికి ఆల్జీరియా విదేశాంగ మంత్రి, అబ్దుల్ అజీజ్ బౌటెఫ్లికా, మొరాకోరాజు హసన్ కూడ సంసిద్ధత వెల్లడించారు.

సరిహద్దున పోరాటం జరుగుతూనే వున్నదనీ, మొరాకన్లు కొన్నివేలమంది ఆల్జీరియాలోకి చొచ్చుకు వచ్చారనీ, ఈ విషయాన్ని ఆఫ్రికా సమైక్యతా సంస్థకు తాము నివేదించబోతున్నారనికూడా శ్రీ బౌటెఫ్లికా అన్నారు.

రాత్రి మంత్రిమండలి అత్యవసర సమావేశం జరిగిన మీదట పత్రికలవారితో మాట్లాడుతూ శ్రీ బౌటెఫ్లికా ఇంకా ఇట్లా అన్నారు: నిన్న రోజల్లా తీవ్రమైన సంఘర్షణలు జరుగుతూనే వున్నాయి. ఎన్నో ప్రాణనష్టాలు కలిగిందీ చెప్పలేము. ఈ సమస్యను సమితి ముందుకు తీసుకువెళ్ళే అవకాశంకూడా లేకపోలేదు. మాఘ్రిబ్‌దేశాలు మూడింటిలోగల నాయకుల సమావేశానికికూడా మేము వ్యతిరేకులంకాము.

రాజు హసన్ రాత్రి రేడియో టెలివిజన్ ప్రసంగంచేస్తూ, సమస్యను సంప్రతింపుల ద్వారా పరిష్కరించుకోవటమే ఎప్పుడూ తమ అభిమతమన్నారు. ఆల్జీరియాలో సరిహద్దు సమస్య వెనుకటి పాలన పరిపాలనవల్ల వచ్చినట్టిదనీ, దానిని పరిష్కరించుకోవేందుకుఆల్జీరియన్ నాయకులతో ముఖాముఖి సంభాషణకు తాము సిద్ధమనికూడా అన్నారు.

ఇది ఇట్లా వుండగా, పాస్పిబిడా, టిండ్‌జాట్ సరిహద్దు కేంద్రాలు ఇంకా తమసేనల ఆధీనంలోనే వున్నవనీ, మొరాకన్లు పశ్చిమైన పనే మాట అబద్ధమని ఆల్జీరియా ప్రభుత్వం ప్రకటించింది.

గుంటూరు జిల్లాలో తేనెటీగల పరిశ్రమ

5 గ్రామాలలో కేంద్రాలు ఏర్పాటు

తెనాలి, అక్టోబర్ 15: గుంటూరుజిల్లా లేపరిశ్రమ అధ్యర్థాన తెనాలి తాలూకా పడిగడ్డపాలెం, ఇటూరు గ్రామాలలోను, నత్తాపర్లి తాలూకా రాజుపాలెం గ్రామంలోను, దాచట్ల తాలూకా చింతలపూడి గ్రామంలోను, రేపల్లె తాలూకా పిట్టూరు గ్రామంలోను తేనెటీగల పెంపకం ఉప కేంద్రాలు ఈ నెలలో ఏర్పాటు చేయబడినవి. (స్వ. వి.)

రెండేళ్లలో 60 లక్షల కిలోవాట్ల విద్యుత్తు

దేశం అవసరాలపై డా॥ కె. ఎల్. రావు వివరణ

ఎర్నాకులం, అక్టోబరు 15: గత 12 సంవత్సరాలలో 45 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేయగా, వచ్చే రెండేళ్ళలో 60 లక్షల కిలోవాట్ల విద్యుత్తు ఉత్పత్తి చేయవలసిఉంటుందని కేంద్ర ప్రభుత్వ నీటిపారుదల, విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి డా॥ కె.ఎల్.రావు తెల్పారు.

ఇది హస్తవరిస్థితులకు విరుద్ధమైన సంగతి అని తాము భావిస్తున్నామనీ, దీనివల్ల నిర్ణీతపథకం ప్రకారం పనులు జరగటంలేదని స్పష్టమవుతోందనీకూడా ఆయన అన్నారు.

అందువల్లనే జలవిద్యుత్పాదక పథకాల విషయంలో వాస్తవిక పరిస్థితులకు అనుగుణమైన విధంగా ఆలోచన చేయవలసి ఉంటుందన్నారు.

డా. రావు మూడురోజులపాటు కేరళలో పర్యటించడానికి నిమానంలో ఇక్కడకువచ్చారు.

జలవిద్యుదుత్పాదక పథకాలను శీఘ్రగతిని పూర్తిచేయడానికి లోడ్వడేవర్యలు చేటిన్నైనా సరే అమలుచేయటం మంచిదేననీ, ప్రభుత్వం అట్టిచర్యలను తీసుకోగలదనీ మంత్రి విలేఖరులగోష్ఠిలో మాట్లాడుతూ తెలియజేశారు.

దేశంలో విద్యుచ్ఛక్తి అవసరం ఎంతైనా ఉన్నదికాబట్టి, అయా ప్రాజెక్టులను శీఘ్రగతినిజమలుచేయటంలో స్వల్పాంశాలు ఏవీఅడ్డురాకుండా తగు చర్యలు తీసుకోగలమని హామీ ఇచ్చారు.

కేరళలో పంబా-కక్కీ జలవిద్యుచ్ఛక్తి పథకం ప్రభుత్వం అమలుచేస్తున్న పెద్దపథకాలలో ఒకటనీ, ఎట్టి పరిస్థితులలోనూ ఇది ఆలస్యానికి గురికావటం తమకు ఇష్టంలేదనీ డా. రావు స్పష్టం చేశారు.

కొచ్చిన్, ఆలప్పీ కోస్తాలలో సముద్రంనీటి కోతకు గురిఅవుతున్న మానస్సేరీ, తొట్టపల్లిప్రాంతాలను మంత్రి చూచివస్తారు. రేపు సాయంత్రం తిరువేంద్రం చేరుకునేలోగా పంబా-కక్కీ జలవిద్యుత్ ప్రాజెక్టు పని ఎంతవరకూ వచ్చింది తనిఖీ చేస్తారు.

కేరళలో సముద్రపునీటి కోతకు గురిఅవుతున్న ప్రాంతాల సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం ఒక అమెరికన్ నిపుణుని సహాయం కోరిందనీ, ఆ నిపుణుడు రేపు తిరువేంద్రం వచ్చి, ఈ సమస్యను పరిశీలించేందుకు ఆరువారాంపాటు కేరళలో ఉంటారనీ శ్రీ రావు తెలియజేశారు.

మద్రాసు, ఆంధ్రప్రదేశ్, మైసూర్, కేరళ రాష్ట్రాలతో యాపత్ దక్షిణభారత దేశానికి అంతః సంబంధాలుకల గ్రిడ్ ఏర్పాటుచేసే విషయం ఆలోచనలో ఉన్నదనీ, ఈ గ్రిడ్ ఏర్పడితే, ఆయా రాష్ట్రాల విద్యుదుత్పాదక శక్తిలో మార్పుతో నిమిత్తంలేకుండానే, అదనపు విద్యుదుత్పాదక శక్తి లభించగలదనీ కేంద్రమంత్రి చెప్పారు.

దక్షిణ ప్రాంతీయమండలి తాలూకు దక్షిణాది విద్యుత్ గ్రిడ్‌సంఘం ఈ నెల 28 వ తేదీన బెంగుళూరులో సమావేశమవుతున్నదనీ, కేరళకు మరికొంత విద్యుదుత్పాదక శక్తిని సమకూర్చే విషయం ఆ సమావేశం పరిశీలించగల్గదనీ ఆయన వివరించారు.

కాకినాడ సభ

కాకినాడ, అక్టోబరు 9: "నా సోదరజనులకు చలన చిత్ర రంగంలో మార్గదర్శి మాత్రమేకాదు. స్వర్గీయ డా. రాజారావు కళారంగంలోనూ, సేవా రంగంలోనూ నాకు ఆదర్శులు. వైద్య విద్యలో నాకు ప్రోత్సాహమిచ్చి ముందుకు నడిపారు. వారి సన్నిధిలో వారి అడుగు జాడలలో నడుస్తూ, పేదవారైన రోగులకు, వైద్య సౌకర్యాలు కల్గిస్తాను" అంటూ శ్రీ జి. వి. యస్. రాజు సమావేశకర్తగా నిన్న సాయంకాలం సూర్యకళా మందిరంలో స్వర్గీయ డాక్టరు రాజారావు స్మారక సభలో శ్రీమతి జమున సోదరుడు శ్రీ గిరిధర్ ప్రసంగించారు. సభకు సివిల్ సర్జన్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ పి. యస్. రావు అధ్యక్షత వహించారు. నగరములోని, నాటక కళాకారుల ప్రతినిధులూ, నటీ నటులూ, కళావేత్తలూ, ఈ సమావేశంలో పాల్గొని, స్వర్గీయ రాజారావుపట్ల తమ భక్తి శ్రద్ధలను ప్రకటించారు. సమాజ్ కళా సమితి కార్యదర్శి శ్రీ యా సంరెడ్డి వెంకటరావు, మధురకోట శ్రీ సత్యసారథి, ప్రసిద్ధ హాస్యనటుడు శ్రీ గండికోట జోగినాథం, శ్రీ డి. వి. యస్. అమ్మ తదితరులూ ప్రసంగిస్తూ, స్వర్గీయ డాక్టరు రాజారావు, కళా ప్రవృత్తి పరంగానే కళాభిజ్ఞత గురించి ప్రజా సేవ గురించి ప్రసంగించారు. (స్వ. వి.)

కాంగ్రెస్ కేంద్ర కార్యాలయం మద్రాస్‌కు మారదు

శ్రీ కామరాజు వెల్లడి

హైదరాబాద్ అక్టోబరు 15: తాము కాంగ్రెసు అధ్యక్షులైనప్పుడు కాంగ్రెసు కేంద్ర కార్యాలయం మద్రాసుకు మారేదీ ఆలోచనలేదని నేడు ఇక్కడ శ్రీ కె. కామరాజు చెప్పారు.

ఢిల్లీనుంచి మద్రాస్ వెడుతూ ఇక్కడ బేగంపేట విమానాశ్రయంలో వారు కొంతసేపు ఆగారు.

"ఢిల్లీ కాంగ్రెసుకు ప్రధాన కేంద్రముగా వుంది. అదిలాగే వుంటుంది" అని పత్రికా ప్రతినిధులతో శ్రీ కామరాజు అన్నారు.

గ్యాస్‌సన్స్ లేబోరేటరీ పరికరాల ప్రదర్శన

మద్రాసు, అక్టోబర్ 15: గ్యాస్‌సన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (బొంబాయి) వారు తయారుచేసిన, అధునాతనమైన ప్రయోగశాల (లేబోరేటరీ) పరికరాల ప్రదర్శనను 'కిల్బర్న్ అండ్ కంపెనీ లిమిటెడ్' మద్రాసు వారు ఇక్కడ ఆర్మీయన్ వీధిలోని స్టెయింట్‌మేరీస్ హోటల్‌లో ఏర్పాటుచేస్తున్నారు. ఈ ప్రదర్శన నవంబరు 17 నుండి 20 వ తేదీవరకు వుంటుంది. ప్రతిరోజు 3 గంటలనుండి రాత్రి 7 గంటలవరకు చూడవచ్చు.

లేబోరేటరీకు అవసరమయ్యే ఆధునిక సరుకులన్నీ ప్రదర్శించబడుతవి. "రేడియో ఆక్టివ్ ఐసోటాప్స్"కు నిర్వహించేందు కవసరమైన పరికరాలను, వాటిని ఉపయోగించే పద్ధతిని ప్రత్యక్షంగా ప్రదర్శిస్తున్నారు.

గ్యాస్‌సన్స్ ప్రైవేట్ లిమిటెడ్ 1947 లో స్థాపించబడినది. ఇప్పుడీ కంపెనీకి బొంబాయి (బాంబాయి) వద్ద అధునాతనమైన సమగ్రమైన సిద్ధ ఫ్యాక్టరీ వున్నది.

కిల్బర్న్ అండ్ కంపెనీ లిమిటెడ్ 1842 లో స్థాపించబడింది. ప్రధాన కార్యాలయము కలకత్తాలో వుంది. దేశంలో మొత్తము 17 బ్రాంచీలున్నవి.

శ్రీ సి. చిరంజీవులు నాయుడుకు సన్మానం

తిరుత్తని, అక్టోబరు 12: తిరుత్తని నియోజకవర్గంనుంచి ఎన్నికైన శాసనసభ్యుడు శ్రీ సి. చిరంజీవులునాయుడు శాసనసభా సభ్యత్వాన్ని స్థిరపరుస్తూ మదరాసు హైకోర్టు తీర్పునిచ్చింది. ఆ సందర్భాన్ని పురస్కరించుకొని పల్లిపట్టు-పరిసర గ్రామాల తరఫున పల్లిపట్టులో శ్రీ చిరంజీవులునాయుడును ఇటీవల ఘనంగా సన్మానించారు. శ్రీ మాదిరాజు సుబ్రహ్మణ్యంరాజు అధ్యక్షత వహించారు. మూడువేలమంది ప్రజలు సభకువచ్చారు. సభలో నాయుడుకు స్వాగతసన్మానపత్రాలు విజ్ఞప్తులూ సమర్పించారు:

శ్రీయుతులు బూదూరు రామానుజులు రెడ్డి, పి. కృష్ణస్వామి రాజు, అమ్మవారి కుప్పం రామస్వామి, జి. దేవప్ప, మహమ్మదీ నన్నేసాహెబ్ ప్రభృతు లనేకులు ఉపన్యసించారు. కవిచంద్ర శ్రీ సేనాకుల్లప్ప మొదలగు ప్రశంసాపద్యాలు చదివారు.

శ్రీ చిరంజీవులు నాయుడు తమ కొనర్చిన సన్మానాలకు కృతజ్ఞతను తెలుపుతూ దేశాభివృద్ధికి, రైతు జనోద్ధరణానికి విధిగా పాటుపడగలనని హామీయిస్తూ, మాట్లాడారు. ఆ రాత్రి నూర్లకొలదీ అతిథులకు విందుజరిగింది. (స్వ. వి.)

శ్రీ వి. సుబ్బారావు మృతికి సంతాపం

తెనాలి, అక్టోబరు 15: తెనాలి యువ సమాజ్ వారు శ్రీ మతుకుమల్లి వెంకట లక్ష్మీనరసింహారావు అధ్యక్షతన, తాలూకా హయ్యర్ సెకండరీ స్కూలు ఉపాధ్యాయ బృందమునకు శ్రీ ఎస్. కె. ప్రకాశరావు అధ్యక్షతన సమావేశమై, గుంటూరు హిందూ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ వల్లభజోస్యుల సుబ్బారావు మృతికి తమ ప్రగాఢ సంతాపము నెల్లడిస్తూ తీర్మానించారు. శ్రీ సుబ్బారావు కుటుంబమువట్ల సానుభూతిని వెల్లడించారు.

శ్రీయుతులు డి. రాజారావు, ఎస్. వెంకటరామయ్య, డి. సాంబశివరావు, ఎస్. టి. చౌదరి, కె. వి. రమణమూర్తి, పి. ఎస్. శాయిగార్లు శ్రీ॥ శ్రీ సుబ్బారావు ప్రతిభా విశేషములను గూర్చి ప్రసంగించారు. (స్వ. వి.)

రిజిష్టర్డు ఉబ్బసం హిమాలయన్ మూలికక్షీరపాయసంతో (భేర్) 1-11-63 పొర్ణమి నాడు పుచ్చుకుంటే ఉబ్బసం, రొమ్ముపడిశం పూపిరాడకపోవుట, మొదలైనవని పూర్తిగా నయమగును. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.
Manager, Shri Mahatma Sidh Baba Sewa Ashram, P.O. Chitrakot, U.P.



తటస్థరాజ్యాల సభ: భారత్ వైఖరి

వివరాలకోసం సరీక్షణ: కైరో వర్గాల వ్యాఖ్యానం: ఆశాభావం

న్యూఢిల్లీ, అక్టోబరు 14: శ్రీనాసర్-శ్రీమతి బండారనాయకేల సమష్టి ప్రకటనలో వున్న తటస్థరాజ్యాల సమావేశాన్ని గూర్చిన వివరాలేమీ ఇంకా భారత ప్రభుత్వానికి అందలేదనీ, ఆ వివరాలకోసం భారతప్రభుత్వం నిరీక్షిస్తున్నదని విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు నేడు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ తెలియజేశారు.

అయితే కెయిరోలోని అభిజ్ఞులమాత్రం భారతదేశం ఇట్టి సమావేశంలో పాల్గొనవచ్చునని, శ్రీనాసర్, శ్రీ బండారనాయకేలు సూచించిన తటస్థరాజ్యాలసభ బాండుంగ్‌లోకంటె సభగాక, ఇదిపూర్తిగా తటస్థరాజ్యాలమాత్రమే పాల్గొనే సభగనుక భారతదేశం పాల్గొనవచ్చునని భావిస్తున్నారు.

అంతేగాక ఇప్పుడు శ్రీ నాసర్ శ్రీమతి బండారనాయకేలు సూచించిన ఈ తటస్థరాజ్యాంసమావేశంప్రతిపాదనవల్ల ఇండోనీషియా చైనా, పాకిస్తాన్‌లు ఆలోచిస్తున్న బాండుంగ్ రకం సభ జరిగే అవకాశంలేదని, ఆ సభజరగడం తమకు ఇష్టంలేదని ఈ ప్రకటనద్వారా ఈ ఇద్దరు నాయకులు స్పష్టంచేశారని గూడా కెయిరో పరిశీలకులు విశదచేస్తున్నారు.

సింహళం గూడా ఒకప్పుడు రెండో బాండుంగ్ సమావేశాన్ని సమర్థించివుంది. అందువల్ల ఇప్పుడు శ్రీమతి బండారనాయకే తటస్థరాజ్యాంసభకు వత్తాసిగా నిల్వడం చాలామందికి ఆశ్చర్యాన్ని కల్గిస్తున్నది.

ఎందుచేతనంటే ఈ తటస్థరాజ్యాలసభలో చైనా పాల్గొనందుకు వీలువుండదు. అట్లా అయితే ఏకాకి అయిపోతుంది. ఇప్పుడు చైనా విధానాలవల్ల తటస్థవిధానాలకు వస్తున్న బెడదను గ్రహించి శ్రీమతి బండారనాయకే, శ్రీ నాసర్‌తో కలిసి ఈ సూచనచేసినట్లు భావించబడుతున్నది

దక్షిణాఫ్రికాపై ఆంక్షలు

సమితి తీర్మానంపై కరాచీ విద్రోహం

రు 11½ కోట్లు విలువగల సరుకుల ఎగుమతి: సమితి ప్రత్యేక సంఘానికి తెల్పని వివరాలు

ఐక్యరాజ్య సమితి, అక్టోబర్ 14: దక్షిణాఫ్రికాకు వ్యతిరేకంగా దౌత్య, ఆర్థిక సంబంధమైన చర్యలు తీసుకోవలసిందని సభ్యత్వంకల దేశాలను కోరుతూ సమితి సర్వసభ్య సమావేశం గత సంవత్సరం ఆమోదించిన తీర్మానం విషయంలో తీసుకున్న చర్య లేమిటో తెల్పవలసిందంటూ సర్వప్రతినిధిసభ తాలూకు జాతివిచక్షణ వ్యవహారాల ప్రత్యేక సంఘం వ్రాసిన లేఖకు పాకిస్తాన్ ఎట్టకేలకు సమాధానం ఇచ్చింది.

సమితిలో సభ్యత్వంకల దేశాలన్నీ దక్షిణాఫ్రికాతో దౌత్య సంబంధాలను విచ్ఛిన్నం చేసుకోవాలనీ, ఆదేశం విమానాలకు, నౌకలకు విమానాశ్రయాలలోనూ, రేవులలోనూ సదుపాయాలు కల్పించరాదనీ, ఆర్థిక దిగ్బంధనలు విధించాలనీ సమితి తీర్మానం సూచించింది. ఈ తీర్మానాన్ని ప్రతిపాదించిన దేశాలలో పాకిస్తాన్ కూడా ఒకటి.

అయినప్పటికీ, ఈ తీర్మానాన్ని ఎలా అమలు చేస్తున్నదీ తెల్పవలసిందని కోరుతూ ప్రత్యేక సంఘం అధ్యక్షుడు శ్రీ గియూలో పెట్రీ (గినీ) గత ఏప్రిల్ 11 న తేదీన సభ్యత్వదేశాల విదేశాంగ మంత్రులకు వ్రాసినలేఖకు చిట్టచివరగా సమాధానాలు పంపిన దేశాలలో పాకిస్తాన్ ఒకటి.

భారత ప్రతినిధి వర్గం నాయకురాలు శ్రీమతి విజయలక్ష్మి పండిట్ గత శుక్రవారంనాడు సమితి సర్వప్రతినిధి సభలో ప్రసంగిస్తూ, ఈ తీర్మానాన్ని ప్రతిపాదించిన దేశాలలోనే కొన్ని, ప్రత్యేక సంఘం అధ్యక్షునికి సమాధానాలు పంపనందుకు విచారం వ్యక్తం చేశారు.

ప్రత్యేక సంఘం అధ్యక్షునకు తానుపంపిన సమాధానంలో పాకిస్తాన్, దక్షిణాఫ్రికాతో తనకు దౌత్యసంబంధాలు లేవనీ, తన నౌకలు, విమానాలు దక్షిణాఫ్రికా రేవులలోనూ విమానాశ్రయాలలోనూ ఆగటంలేదనీ, అలాగే ఆదేశం నౌకలు, విమానాలు తన రేవులలోనూ, విమానాశ్రయాలలోనూ నిలువటంలేదనీ తెల్పినట్లు తెలిసింది.

దక్షిణాఫ్రికానుంచి తాను ఎట్టి దిగుమతులు చేసుకోవటంలేదని కూడా పాకిస్తాన్ పేర్కొన్నట్లు తెలియవచ్చింది.

అయితే దక్షిణాఫ్రికాకు తాను చేస్తున్న ఎగుమతులవిషయంలో మాత్రం మౌనం వహించింది.

దక్షిణాఫ్రికా ప్రచురించిన వ్యాపార వివరాలనుబట్టి 1962 లో పాకిస్తాన్‌నుంచి 85 లక్షం పౌనుల విలువగల సరుకులు దిగుమతి అయినట్లు తెలుస్తోంది. (అనగా రు 11 కోట్ల 33 లక్షంకుపైగా విలువగల సరుకులు పాకిస్తాన్ దక్షిణాఫ్రికాకు ఎగుమతిచేసిందన్న మాట.)

స్వాతంత్ర్యం సిద్ధించకపూర్వం అవిభక్త భారతదేశం దక్షిణాఫ్రికాతో వాణిజ్యంపై విధించిన ఆంక్షలను స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే పాకిస్తాన్ తొలగించిందన్న విషయం ఈ సందర్భంలో జ్ఞాపకం చేసుకోవలసి ఉంటుంది. అప్పటినుంచి ముఖ్యంగా జనపనార, తదితర సరుకులు ఎగుమతిచేస్తూనే ఉంది.

కెన్యా స్వాతంత్ర్యం విచిత్ర పరివర్తనం

లండన్, అక్టోబర్ 15: కెన్యా కు స్వాతంత్ర్య ప్రదానం విషయమై లండన్‌లో జరుగుతున్న మంతనాలనుండి కెన్యాప్రభుత్వం తన్నుతానుఉపసంహరించుకొని విప్లవధోరణిలో దేశ స్వాతంత్ర్యాన్ని ప్రకటించగల పరిస్థితి ఏర్పడినట్లు ఇక్కడి పరిశీలకులు పేర్కొంటున్నారు.

బ్రిటిష్ వలసమంత్రి శ్రీ శాండిస్‌తో నిన్న శ్రీ కెన్యాటా ఇంకా అయన ప్రతినిధివర్గంలోని సభ్యులు జరిపిన మంతనాలు ఫలితంగా ఈ పరిస్థితి ఏర్పడినట్లు గూడా తెలియవస్తున్నది. శ్రీ శాండిస్ ఈ మంతనాల సందర్భంలో తమ పూర్వపు వాగ్దానాలను భంగంచేసినట్టు కన్పించారని, అయన మాటల ధోరణి అట్లావున్నదని అందువల్ల ఈ మంతనాలకు స్వస్తిచెప్పి కెన్యా ప్రతినిధివర్గం ఇంటికి తిరిగిపోగల పరిస్థితి ఏర్పడిందని అభిజ్ఞులు చెబుతున్నారు.

అంతేగాక కెన్యా స్వాతంత్ర్యాన్ని గురించి బ్రిటిష్ పార్లమెంటు చట్టంలో సంబంధం లేకుండా గూడా కెన్యా స్వాతంత్ర్యాన్ని ప్రకటించగల అవకాశంగూడా వున్నదని తెలుస్తున్నది.

మున్సిపల్ ప్రాథమిక పాఠశాల టీచర్లసభ

కాకినాడ, అక్టోబర్ 15: మున్సిపల్ ప్రాథమిక పాఠశాల టీచర్లసంఘం ప్రథమ వార్షికమహాసభ ఇటీవల యిక్కడ సీనియర్ బేసిక్ పాఠశాలలో జరిగినది. మున్సిపల్ కమిషనర్ శ్రీ రామచంద్రన్ సభను ప్రారంభిస్తూ, పురపాలకసంఘం ఆర్థికనష్టమతకు మించకుండా ఉపాధ్యాయులకు సదుపాయములు కల్పించుటకు తాము సిద్ధమేనన్నారు.

19 పాఠశాలలలోని 97 మంది ఉపాధ్యాయులలో 90 మంది ఈ సంఘంలో సభ్యులుగా చేరివున్నారు. జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ కృష్ణమూర్తి మాట్లాడుతూ బడ్జెట్ కేటాయింపులో 4 వ వంతు డబ్బు విద్యకై వెచ్చించబడినదనియు, ఈపెచ్చించిన ధనము [illegible] రుగుటకు కృషిచేయవలెనని [illegible] రుకడపజిల్లాఉపాధ్యాయసంఘాధ్యక్షుడు [illegible] జయరామరాజు మాట్లాడుతూ చేశారు.

మూసీనదిలో శవం

హైదరాబాద్, అక్టోబర్ 16: ముసారంబాగ్‌దగ్గర ఆదివారంనాడు మూసీనదిలో తేలుతూవున్న 45 సంవత్సరాల వయస్సు వ్యక్తి శవాన్ని బయటకుతీశారు. శవం చీకిపోయివుంది. ఒక చేతిమీద 'నారాయణ్' అని మరొకచేతిమీద 'అబ్దుల్లా' అని వుంది. శవం అచూకీతీసేందుకుగాను సబ్‌ఇన్‌స్పెక్టర్ అజీజ్ (సయీదాబాద్) దర్యాప్తు సాగిస్తున్నారు.

కృష్ణాజిల్లాలో పులివాగు ఆనకట్ట పథకానికి మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి శంకుస్థాపన చేశారు. ఆనకట్ట ఎత్తు పెంచాలని శ్రీ దగ్గుమిల్లి మధుసూదనరావుగారు (నివేదిక చదువుతున్నవారు) విజ్ఞప్తిచేశారు. మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావుకూడా ఈ సభలో పాల్గొన్నారు.

తిరువూరులో భారత గ్రామీణ మహిళాసంఘ వార్షికోత్సవం జరిగింది. కుటుంబనియంత్రణ ప్రదర్శనానికి డాక్టరు శ్రీమతి ఎ. వరలక్ష్మి ప్రారంభోత్సవం చేశారు.

"కోనసీమ" అభివృద్ధిపట్ల ప్రభుత్వం చిన్నచూపు

['ఆంధ్రపత్రిక విలేఖరి']

అమలాపురం, కొత్తపేట, రాజోలు అనే మూడుతాలూకాలలో కూడుకొన్నదే కోనసీమ. మూడువైపులా గోదావరినది, ఒకవైపు బంగాళాఖాత సముద్రం ఈ సీమసరిహద్దులు. సీమలోంచి బయటపడాలంటే గోదావరినదిని దాటకతప్పదు. ప్రస్తుతం నిర్మాణంలోనున్న గౌతమిపై ఆలమూరువద్ద; వశిష్టపై సిద్ధాంతంవద్ద వంతెనలు పూర్తి అయిననాడు బయటి ప్రపంచంతో కోనసీమవాసులకు సంబంధం కలుగవచ్చు.

ఇక కోనసీమ అభివృద్ధిపట్ల ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందేమో నన్న సందేహం అభివృద్ధిపథంలో సాగిపోతున్న ఈ రోజులలో కలుగకపోదు. సాంకేతికంగా చూసినా పారిశ్రామికంగా చూసినా మూడుతాలూకాలూ వెనుకబడే ఉన్నాయి. వెనుకబడి ఉండటానికికారణం ఆలోచిస్తూంటే ప్రభుత్వంతో సంప్రతించి అభివృద్ధిని చేకూర్చగల రాజకీయ నాయకులు చేరేమోనన్న సందేహంకలుగుతూంది. కీర్తిశేషులు శ్రీ కళావెంకటరావుగారున్నసమయంలో కోనసీమ ప్రజలు సర్వయోగ్యం. ప్రాతినిధ్యంకోసం యోగ్యుడు శ్రీ వెంకటరావుగారున్నారనే ధీమాగా ఉండేవారు. ఆయన సమయంలోనే కోనసీమకు విద్యుచ్ఛక్తి విస్తరణ పథకం; టెలిఫోన్ విస్తరణ పథకాలు జరిగాయి. ఆయన గతించిన తరువాత బయటి ప్రపంచంతో కోనసీమను పోల్చిచూస్తే అభివృద్ధి శూన్యమేమో అనక తప్పదు.

వివిధ రకాలుగా ప్రభుత్వాదాయం ఈ మూడు తాలూకాలనుంచీ వెడుతూనుంది. పూర్వం కళాశాలకూడ కొరతగానే ఉండేది. శ్రీరామర్సు జమీందారే వితరణతో ఆ లోటు తీరి కనీసం కమిటీ కళాశాలగానైనా కనపడుతూంది. పారిటెక్నిక్ కళాశాల కోనసీమలో ఏర్పరుచబడాలనే ఉద్దేశ్యం పెద్దనాయకుల మనోభావాలలో లేకపోలేదు. కేంద్ర ఉపమంత్రి శ్రీ బి. యస్. మూర్తి చాలాసార్లు కోనసీమ పర్యటన జరిపినప్పుడు పలుసభలలో పారిటెక్నిక్ కళాశాల స్థాపనావశ్యకతను గూర్చి, కోనసీమలోని పెద్దల సమావేశం ఏర్పాటుచేద్దామని అనుకున్నారు. కాని కొరగాని కారణంచేత అది జరుగలేదు. అయితే మూడు తాలూకాలలోని పెద్దలను సమావేశపరచి శ్రీ మూర్తిలాంటి ప్రముఖులు గట్టిగా పట్టుబడినట్లయితే పారిటెక్నిక్ పెద్దపని కాదేమో!

పారిశ్రామిక వాడను ప్రత్యేకంగా కోనసీమలో ప్రభుత్వ ఆధ్వర్యంలో నెలకొల్పటం ముఖ్యం. ఇటీవల కొత్తపేట తాలూకా "డెల్టా గన్నవరం"లో సహకార పద్ధతిపై పంచదార ఫ్యాక్టరీ స్థాపించాలని కోరుతూ ప్రభుత్వాన్ని కొంతమంది ప్రముఖులు, పమితులుకూడ కోరాయి. దాని స్థాపన విషయంలో ప్రభుత్వం సానుభూతి చూపిస్తానని కైదోహదం చేస్తే, పారిశ్రామికంగా కోనసీమకు కొండంత కృషిచేసినవారవుతారు.

ఇక రహదారులుపై దారులులేక పోయినా కనీసం రహదారులయినా సరియైన స్థితిలో లేవు. కొద్దిగా మాత్రమే ఉపయోగించకతప్పదు. ప్రధానమైన రోడ్లు కొన్ని మూడు సంవత్సరాలైనా తిర్గి వేయకపోవడం వలన గోతులతోనిండి వున్నాయి. లోగడ రోడ్ల ప్రస్తావన ప్రత్యేకముఖంగా ప్రస్తావించినా ప్రభుత్వం సరియైన చర్యను తీసుకొనక పెడచెవి పెట్టినట్లు కనపడుతూంది. రోడ్ల నిర్మాణాన్ని అధికారులను అంచనాలు తయారుచేసి పంపమనడం. తీరావారు అంచనాలు పంపిన తరువాత నిధులునిండు కున్నాయని నిలువుదల చేయటం ప్రతి సంవత్సరం వరిపాటి, పాటయిపోయిందేమోనని రోడ్లుచేయక పోవడాన్నిబట్టి కనీసం గోతులు పూడ్చకపోవడం వల్లను విదితమవుతూంది. కోనసీమలో ఎక్కువ సంఖ్యలో బస్సులు, ట్రాక్టర్లు కార్లు బళ్లుపయనించే ప్రధాన రహదారి అమలాపురం నుంచి డెల్టా గన్నవరం వరకుగల తొమ్మిది మైళ్ల రోడ్డు. ట్రాఫిక్‌ను బట్టి సిమెంటురోడ్డుగా చేయవలసి ఉంది. అయితే సరియైన కంకరరోడ్డుకు కూడ నోచుకోలేదు.

ఈ రహదారి బండార్లంక, అంబాజీపేట, మామిడికుదురు; ముంగండ, డెల్టాగన్నవరం, గ్రామాల మధ్యగా ఉంది. బస్సులు వెళ్లినప్పుడల్లా రోడ్డు కిరువైపుల ఉండే ఇంటి కుటుంబీకులకు, ఇళ్లకు రోడ్డుదుమ్ముతో బూడిదరంగు పొడరు పూత, వర్షం కురిసినప్పుడల్లా రోడ్డుగోతులలో నిలచినీళ్లు చెవిరి పన్నీరుపూత, అతిశయోక్తికి అధారంలేని వాక్యాలు ఇవి. మమారు వంద దపాలకుపైగా బస్సులు నిరంతరం తిరుగుతూంటాయి. అలాగే ఇతర వాహనాలూ? ఇటువంటి రోడ్డు విషయంలో ప్రదుత్వం వారు ప్రత్యేక శ్రద్ధతీసుకుని సిమెంటురోడ్డు, కాకపోయినా కనీసం వారు రోడ్డుగానైనా పునర్నిర్మాణం చేయించడం అత్యావశ్యకం.

ప్రైవేటు కళాశాలలముందు ప్రభుత్వకళాశాలల తీసికట్టు

ముఖ్యమంత్రి ప్రశంస: సాంకేతిక సంస్థల అవసరంపై వివరణ

హైదరాబాద్, అక్టోబర్ 15: ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నిన్న సాయంత్రం బ్రదూకాకళాశాలలో మాట్లాడుతూ ప్రభుత్వకళాశాలల్లోకన్న ప్రైవేటు కళాశాలల్లో ఫలితాలు బాగా వుంటున్నాయన్నారు.

రాష్ట్రశ్రేయస్సుకోసం ప్రైవేటు విద్యాసంస్థలు చేస్తున్నకృషిని మెచ్చుకొని ముఖ్యమంత్రి ఇలాచెప్పారు: "అటువంటి సంస్థలను ప్రోత్సహించడము ప్రభుత్వ విధానము. లక్షలు ఖర్చుపెట్టినా ప్రభుత్వ కళాశాలల్లో ఫలితాలు తృప్తికరముగా లేనందున ఇల్లాంటి కళాశాలలు ఎక్కువగా ఏర్పడాలని మా ఉద్దేశ్యం. ఎన్ని అవరోధాలువున్నా విశ్వ విద్యాలయం పరీక్షలలో ప్రైవేటు విద్యాసంస్థలే మంచి ఫలితాలను చూపిస్తున్నాయి. అర్బన్ కళాశాలలను ఎక్కువచేయడం నాకు ఇష్టంలేదు. కుక్కగొడుగుల్లాగా ఇటీవల అర్బన్ కళాశాలలు ఏర్పడుతున్నాయి. సాంకేతిక సంస్థలు, సైన్సు కళాశాలలు ప్రయివేటు వైద్య కళాశాలలు ఏర్పడాలి.

ముఖ్యమంత్రి బ్రదూకా వాణిజ్య కళాశాల స్థాపన్నుంచి, విద్యార్థిసమితికి ప్రారంభోత్సవముచేశారు.

"సాధ్యమైనంతవరకు అల్లాంటి సంస్థలను ప్రోత్సహించాలని ప్రభుత్వము చూస్తున్నది. ప్రభుత్వానికి కొన్ని పరిమితులు వున్నాయి. తృతీయ ప్రణాళికకు ప్రభుత్వము ధనము సంపాదించలేకపోయినందున ప్రణాళికా సంఘం కేంద్రం వాటాను తగ్గించింది. తత్ఫలితముగా విద్యాప్రణాళిక దెబ్బతిన్నది" అని ముఖ్యమంత్రి అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పుడు తెలంగాణాలోజిల్లాకుఒకటిచొప్పున ఏర్పడినప్రయివేటు కళాశాలలగూర్చి ప్రస్తావించి, అవి స్వయంపోషకముగా లేనందుని ప్రభుత్వము స్వాధీనము చేసుకోవలసి వచ్చిందని ఆ కార్యక్రమ ఇప్పుడు పూర్తిఅయిందని ముఖ్యమంత్రి చెప్పారు. కొత్తకళాశాలలను ప్రారంభించడముకన్న వున్న ప్రయివేటుకళాశాలలను అభివృద్ధిచేయడము మంచిదని అయన అన్నారు.

గత ఆరేళ్లలో రాష్ట్రంలో కళాశాలవిద్య బాగా అభివృద్ధి అయిందని, జిల్లాల్లో అనేక కళాశాలలు ఏర్పడినా అధ్యర్థులకు చోటుదొరకడము కష్టంగా వుంటోందని, అది శుభసూచకమని ముఖ్యమంత్రి చెప్పారు.

ప్రారంభములో ముఖ్యమంత్రికి స్వాగతము చెప్పుతూ ప్రిన్సిపాల్ శ్రీ కె. యస్. ఆచార్య ప్రైవేటు కళాశాలలు ఎదుర్కొంటున్న సమస్యలను విశదముచేశారు. యూనియన్ అధ్యక్షుడు శ్రీ బి. సదానంద్‌కూడా స్వాగతప్రసంగము సమర్పించారు. ప్రధానకార్యదర్శి శ్రీ జి. కె. దత్తు జనరల్‌కాప్టెన్ శ్రీ ఎస్. వెంకటి కార్యక్రమాన్ని వివరించారు యూజమాన్యము తరఫున శ్రీ శ్రీనివాస బ్రదూకా ముఖ్యమంత్రికిపూలమాలవేశారు. సంయుక్తకార్యదర్శి శ్రీ పి. లక్ష్మీనారాయణ వందన సమర్పణచేశారు.

కామరాజు పథకం ఫలితం

లాల్ బహదూర్ శాస్త్రి అభిప్రాయం

రాజకోట, అక్టోబర్ 15: కాంగ్రెసు సంస్థను, తద్వారా ప్రభుత్వాన్ని పటిష్టం చేయడంలో కామరాజ పథకం ఎంతవరకు ఫలప్రదమైందీ తెలుసుకొనడానికి మరికొన్ని మాసాలు పడుతుందని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నేడు ఇక్కడ విలేఖరులకు తెలియజేశారు.

మాజీ జేకియాంగమంత్రి ఇక్కడ రెండు రోజులపాటు వుంటారు. సంస్థ కార్యవర్గ సభ్యుల ఎన్నిక ఏకగ్రీవంగా జరగడము తాము భావిస్తున్నప్పటికీ పోటీ జరగడములో తప్పేమీలేదని అయన అన్నారు.

"కాని ఒకసారి నాయకుడు ఎన్నికైనతరువాత కామరాజ పథకము అమల్లోకి వచ్చి సర్వత్రాసహకారభావము వ్యక్తం గావాలి" అని అయన అన్నారు. ఎన్నికైనవారు తమ వర్గానికేగాక యూనిట్ పార్టీకి నాయకుడుగా వ్యవహరించాలన్నారు.

"ఇండియన్ టెలిఫోన్ ఇండస్ట్రీస్" ప్రగతి

62-63 లో రు 102 లక్షలు లాభం

4% డివిడెండ్: డైరెక్టరు వివరణ

బెంగుళూరు, అక్టోబర్ 15: ఇక్కడ ప్రభుత్వ రంగములో నిర్వహించబడుతున్న 'ఇండియన్ టెలిఫోన్స్ ఇండస్ట్రీస్'కు 1962-63 సంవత్సరములో రు 102 లక్షలు లాభముచ్చినదనీ, వాటాదనము రు 4 కోట్లపై 4 శాతము డివిడెండ్ ప్రకటించడమైనదని ఐ. టి. ఐ. మేనేజింగ్ డైరెక్టరు శ్రీ యు. శంకర్ నేడిక్కడ చెప్పారు.

పత్రికా విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ, ఐ. టి. ఐ. లో తయారు చేయబడిన పరికరాలు రు 773 లక్షల విలువకు విక్రయించడమైనదని, 1961-62 లో ఈ విక్రయ మొత్తము రు 565 లక్షలేనని శ్రీ శంకర్ చెప్పారు. అయన ఇంకా క్రింది విషయాలు వెల్లడించారు; 1958-59 లో రు 44 లక్షలుండిన రిజర్వునిధి రు 1 కోటికి పెరిగింది. 'క్రాస్‌బార్', అధునికమైన 'స్విచ్చింగ్' పరికరాలఉత్పత్తి కుద్దేశించిన విస్తరణ పథకాలకు కేంద్రప్రభుత్వ ఆమోదంకోసం చేసివున్నాము. ఇండియన్ టెలిఫోన్స్ ఇండస్ట్రీస్‌ను ఆనుకొని దానితాలూకు మరొక ఫాక్టరీని వెలకొల్పేందుకు ప్రతిపాదించడమైనది.

1962-63 లో 'ఇండియన్ టెలిఫోన్ ఇండస్ట్రీస్' రు 4 లక్షల విలువకు పరికరాలను ఎగుమతిచేసింది. మరో 4.4 లక్షల రూపాయల విలువచేసే సామగ్రి ఎగుమతికి అర్డర్లు కుదుర్చుకుంటున్నది.

పోతా 1 లక్ష 80 వేలు టెలిఫోన్లు, 1 లక్ష 80 వేలు ఆటో ఎక్స్‌ఛేంజిలైన్లు, ఆఖరి సంవత్సరము రు 260 లక్షల విలువచేసే 'టెలిఫోన్ ఛార్జింగ్' పరికరాలు ఉత్పత్తి చేయాలని తృతీయ ప్రణాళికలో లక్ష్యంగా నిర్ణయించబడినది.

స్పార్క్ రెసిస్టర్లు, మాగ్నెటోజనరేటర్లు, స్పెషల్ రిబన్ కో-ఆక్షియల్ కేబుల్, పరికరాల ఉత్పత్తినికూడా ఐ. టి. ఐ. ప్రారంభించినది.

రక్షణశాఖావసరాలకుగాను కమ్యూనికేషన్ పరికరాల ఉత్పత్తి రేటును ఐ. టి. ఐ. పెంచినది.

1962-63 లో ఐ టి. ఐ. 132000 టెలిఫోన్లను, 761 మల్టిఫుల్ ర్యాక్స్‌ను, 40,272 స్విచ్‌ల్‌ను ఉత్పత్తిచేసింది. తంతి తపాలాశాఖకు అవసరమైన వివిధ రకాల కొలమానపు పరికరాలు 1100 లను ఉత్పత్తి చేసి సప్లయ్ చేసింది.

ఐ. టి. ఐ. కి చెందిన పరిశోధన, అభివృద్ధిశాఖ చాలా పరికరాల నమూనాలను తయారుచేయడం పూర్తిచేసింది. (స్వ. వి.)

రాజభవన్ వార్తలు

హైదరాబాద్, అక్టోబర్ 15: స్టేట్ బ్యాంక్ (మద్రాసు) కార్యదర్శి ట్రజరరు శ్రీ ఎన్. బ్రహ్మానందరావు ఉదయం గవర్నరును సందర్శించారు.

శ్రీమతులు షి, బి. కె. పథక్, డి. ఎ. మెహతాలు శ్రీమతి రాజకుమారి శ్రీ నగేష్‌ను కలుసుకున్నారు.

అస్సాంరాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ గోపాల్‌మాల్‌హోత్రా శ్రీమతి మాల్ హోత్రా సాయంత్రము గవర్నరు దంపతులను కలుసుకున్నారు.

చిరంజీవి దానవుడితో సాగిస్తున్న సమరంలో మానవుడి ఆయుధం ఏది? భగవంతుడి నాశనమైన ఘంటారావం పలికిన పరమ సత్యం ఏది?

'రక్తసంబంధం' చిత్రం సమర్పించిన బృందం చూపొందిస్తున్న 'గుడిగంటలు' చిత్ర ప్రశ్నలకు సమాధానాలను అత్యంత చర్మనీయంగా చరిత్రస్తుంది—

మాటలు ముళ్ళపూడి వెంకటరమణ * సంగీతం ఘంటసాల * కెమెరా నాగేశ్వరరావు * కళ కృష్ణారావు

దర్శకుడు వి. మధుసూదనరావు

నిర్మాతలు: సుందర్‌లాల్ నహాతా & డూండీ

Printed and Published for Nageswar Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press: 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor Sambhu Prasad. Phone. Madras 22244 & 21747 Hyderabad: 42703